తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక వార్త





# నిత్యాన్నదాన పథకానికి రూ.5లక్షల విరాళం

శ్రీకాళహస్తి, మే 6 ప్రభాతవార్త



శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి హైదరాబాదుకు చెందిన బుల్లితెర చక్రవాకం సీరియల్ నిర్మాత పల్లమాల సుధాకర్ శ్రీకాంత్ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ శశాంక్, పల్లమాల మంజులానాయుడు కుటుంబసభ్యులు నిత్యాన్నదాన పథకానికి రూ.5లక్షల విరాళాన్ని చెక్కురూపంలో ఆలయ ఇఓ ఎస్‌వి.నాగేశ్వరరావుకు అందించారు. దాతలకు స్వామి అమ్మవార్ల ప్రత్యేకదర్శనంతో పాటు తీర్థప్రసాదాలను అందించి సత్కరించారు. కార్యక్రమంలో రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కుప్పం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఎసిబి దాడులు !!

## 25వేల లంచం తీసుకుంటూ పట్టుబడ్డ సబ్ రిజిస్ట్రార్.. జూనియర్ అసిస్టెంట్.. డాక్యుమెంట్ రైటర్ !!



వివరాలు తెలుపుతున్న ఎసిబి ఎఎస్పీ



ఎసిబి అధికారులకు పట్టుబడిన సబ్ రిజిస్ట్రార్,జూనియర్ అసిస్టెంట్, డాక్యుమెంట్ రైటర్

కుప్పం, మే 6 ప్రభాతవార్త

కుప్పం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సోమవారం అవినీతి నిరోధక శాఖ (ఎసిబి) అధికారులు మెరుపుదాడి చేశారు. ఈ సందర్భంగా పాతికవేల లంచం తీసుకుంటూ కుప్పం సబ్ రిజిస్ట్రార్ వెంకట సుబ్బయ్య, జూనియర్ అసిస్టెంట్ మోహన్ బాబు, డాకు ్యమెంట్ రైటర్ షణ్ముగంలు పట్టుబడ్డారు. వీరినుంచి నగదు స్వాధీనం చేసుకున్న ఎసిబి అధికారులు ముగ్గుర్నీ అదుపులో తీసుకున్నారు. ఈసంఘటనకు సంబంధించి అవినీతి నిరోధక శాఖ ఎఎస్పీ దేవప్రసాద్, డిఎస్పీలు జెస్సీ ప్రశాంతి, రవిమనోహరాచారి పాత్రికేయులకు తెలిపిన మేరకు వివరాలిలా..కుప్పం పట్టణంకు చెందిన వాణి అనే మహిళ కూర్మానిపల్లికి చెందిన రాజు అనే వ్యక్తి నుంచి 1.60 సెంట్ల భూమిని కొనుగోలు చేసిందన్నారు. ఇందుకు రిజిస్ట్రేషన్ చార్జీలు 2.40లక్షల రూపాయలు అవుతాయని సబ్‌రిజి స్ట్రార్ కార్యాలయం సిబ్బంది ఆమెకు తెలిపారని అయితే అందుకు అదనంగా మరో 50 వేలు అధికంగా ఇవ్వాలని అడిగినట్లు విచారణలో తేలిందన్నారు.చివరకు పాతిక వేలు ఇస్తే రిజిస్ట్రేషన్ చేస్తామని సబ్ రిజిస్ట్రార్, జూనియర్ అసిస్టెంట్ తెలిపారన్నారు. దీంతో వాణి చేసేది లేక తిరుపతి ఎసిబి అధికారులను ఆశ్రయించిందన్నారు. సోమవారం వాణి పాతికవేల రూపాయలను డాక్యుమెంట్ రైటర్ షణ్ముగంకు అందజేసిందని ఈ సమయంలో తాము దాడులు చేసి పట్టుకున్నట్లు తెలిపారు. పాతిక వేల నగదును సీజ్ చేయడంతో పాటు ముగ్గుర్ని అదుపులో తీసుకున్నట్లు వారు తెలిపారు. ఈసందర్భంగా కారా ్యలయ సిబ్బందిని సైతం ఎసిబి అధికారులు విచారించారు. ఎవరైనా ప్రభుత్వ అధికారులు లంచాలు డిమాండ్ చేస్తే ప్రజలు 14400 నెంబరుకు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చే వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎఎస్పీ దేవ ప్రసాద్ తెలిపారు. కాగా కుప్పం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఎసిబి దాడుల విషయం పట్టణంలో సంచలనం కలిగించింది.

# డబ్బు సంచులు వచ్చాయోచ్...!

## ఇక పంపిణీనే తరువాయి

ప్రభాతవార్త -తిరుపతి



కట్టలు..కట్టలు...అవి ఎక్కడి నుంచి వస్తున్నాయో...ఎవరికోసం వస్తున్నాయో తెలియదు కానీ ప్రతి అభ్యర్థి ఓటర్లకు పంచడానికి సిద్ధం అయ్యారు.ప్రత్యర్థి 1000 అంటే తాను 1500 రూపాయలు...2000 అంటే 3000 ఇలా పెంచుకుంటూ ఓటర్లను ప్రసన్నం చేసుకోడానికి అభ్యర్థులు సిద్ధం అయ్యారు. ఇటు తిరుపతి,అటు చిత్తూరు జిల్లాలలో అభ్యర్థులు చాలా జాగ్రత్తగా డబ్బు తమ వద్దకు చేరేలా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు,ఇందులో అధికార పార్టీ వైకాపా కాస్త ముందస్తు ఆలోచనతో వుండగా కూటమి అభ్యర్థులు కాస్త వెనుకబడ్డారు.ముఖ్యంగా ఇతర ప్రాంతాలనుంచి డబ్బు సరఫరా విషయంలో అధికారపార్టీకి వున్నంత స్వేచ్ఛ,వెసులుబాటు ప్రతిపక్షపార్టీలకు లేకపోవడంతో వారు వివిధ మార్గాలలో డబ్బు చేరవేసుకుంటున్నారు.గత ఎన్నికలలో కేవలం 500 రూపాయల నుంచి 1000 రూపాయల దాకా పంపిణీ చేసిన అభ్యర్థులు ఈ ఎన్నికలలో 2000 నుంచి 5000 దాకా ఆయా ప్రాంతాలను అనుసరించి పంపిణీచేయాల్సి వస్తుండటంతో అభ్యర్థుల ఖర్చు తడిసిమోపెడు అవుతోంది.ఇది జనరల్ స్థానాలతో పాటు రిజర్వ్‌డ్ స్థానాలలో కూడా ఇదే పరిస్థితి నెలకొంది.గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ మారు ఎన్నికల ప్రక్రియ దాదాపు 40 రోజుల దాకా సాగుతుండటంతో అభ్యర్థులు నోటిఫికేషన్ రోజు నుంచి పోలింగ్ రోజుదాకా వస్తున్న ఖర్చులుచూసి గుండెలు బాదుకుంటున్నారు. ముఖ్యంగా ప్రతిరోజూ జరిగే గడప గడపకు ప్రచార కార్యక్రమాలకు వచ్చే కార్యకర్తలకు,ఇతరులకు ఉదయం,సాయంత్రం అని రెండు విభాగాలుగా విడగొట్టి ఉదయం ప్రచారం చేసే బృందంలో ఒక్కొక్కరికి 200 నుంచి 400 దాకా,సాయంత్రం ప్రచారం చేసే బృందాలకు కూడా ఇంచుమించు అలాగే నగదు పంపిణీ చేయాల్సి వస్తోంది,దీనికి అదనంగా భోజనాలు,టిఫిన్లు తదితక ఏర్పాట్లు తప్పనిసరి. పోటీ చేస్తున్న ప్రధానపార్టీల అభ్యర్థులకు ఈ ఖర్చు తప్పనిసరిగా మారింది.దీనికి తోడు వాహనాలు,ప్రచార సామాగ్రి,ప్రచార సారథులు,అభ్యర్థితో పాటు తిరిగే ప్రధాన అనుచరుల ఖర్చులు దీనికి అదనం.ఇక సాయంత్రాలు చేసే ఖర్చు లెక్కలోకి రాకపోయినా అది కూడా ప్రత్యక్షంగానో...పరోక్షంగానో...అభ్యర్థి మీదనే పడుతోంది,ఇక చివరగా ఓటర్లకు పంచే నగదు విషయంలో ఇప్పటికే కొందరికి ఒక అవగాహన రాగా,మరి కొందరు ప్రత్యర్థుల కదలికలను అనుసరించి ఆచితూచి అడుగుటు వేస్తున్నారు. ముఖ్యంగా హోరా హోరీ పోరు జరగనున్న తిరుపతి,చిత్తూరు. చంద్రగిరి,శ్రీకాళహస్తి, వెంకటగిరి, పలమనేరు,నగరి, నియోజక వర్గాల్లో ఇప్పటికే ఇరుపార్టీల నేతలూ ఒక అంచనాకు వచ్చినట్టు తెలుస్తోంది. ఒకరు ఓటర్లకు ఎంత మొత్తం ఇస్తారో తెలుసుకున్నాక,దానికన్నా అదనంగా నగదు పెంచి ఇవ్వడం వల్ల తమకు అనుకూలంగా పరిస్థితులు మారుతాయని భావిస్తున్నారు.ఈ నేపథ్యంలో తిరుపతి సహా కొన్ని నియోజక వర్గాలలో అభ్యర్థులు ఇప్పటికే డబ్బు సంచులు విప్పి పంపిణీ మొదలుపెట్టినట్లు తెలు స్తోంది.ప్రస్తుతానికి తిరుపతిలో ఓటరుకు 2000 నుంచి 3000 దాకా చేరుతోందని తెలుస్తోంది. డబ్బుపంపిణీ విషయంలో అభ్యర్థులు ఎవరూ వెనక్కి తగ్గడం లేదని,ఎంతయినా ఖర్చు పెట్టి విజయం సాధించాలి అన్న కసితో వున్నారని తెలుస్తోంది .

## రెండవ రోజు
# సజావుగా పోస్టల్ బ్యాలెట్

### - ఫెసిలిటేషన్ కేంద్రంను తనిఖీ చేసిన కలెక్టర్ సగిలి షన్మోహన్



చిత్తూరు, మే 6 ప్రభాతవార్త:

జిల్లాలోని నియోజకవర్గ కేంద్రాల్లో ఫెసిలిటేషన్ కేంద్రాల్లో పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ రెండవ రోజైన సోమవారం సజావుగా కొనసాగింది. ఎన్నికల పోలింగ్ విధుల్లో పాల్గొనే ఉద్యోగులు, సిబ్బందికి ఎలక్షన్ కమీషన్ పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించిన విషయం తెలిసిందే. ఈ మేరకు ఎలక్షన్ కమీషన్ ఆదేశాల మేరకు జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని ఫెసిలిటేషన్ కేంద్రాల్లో పోస్టల్ బ్యాలెట్ కేంద్రాలను ఏర్పాటు చేసి ఆదివారం నుండి బుధవారం వరకు పోస్టల్ బ్యాలెట్‌ను ఉద్యోగులు, సిబ్బంది వినియోగించుకోవడానికి ఎలక్షన్ కమీషన్ అవకాశం కల్పించింది. ఈ మేరకు ఆదివారం అత్యధిక ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్‌కు హాజరై తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకొన్నారు. సోమవారం కొంతమంది ఉద్యోగులు ఫెసిలిటేషన్ కేంద్రాలకు హాజరై తమ ఓటు హక్కును వినియోగించుకొన్నారు. చిత్తూరు పివికెఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఫెసిలిటేషన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో జరిగిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియను సోమవారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సగిలి షన్మోహన్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి సగిలి షన్మోహన్ మాట్లాడుతూ పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవడానికి వచ్చిన ఉద్యోగులకు ఫెసిలిటేషన్ కేంద్రంలో అవసరమైన మంచినీరు, మజ్జిగ, ఓఆర్ఎస్ తదితరాలు అందుబాటులో వుంచడం జరిగిందన్నారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన పెసిలిటేషన్ సెంటర్‌లో మెడికల్ క్యాంపును నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# ప్రశాంతంగా హోమ్ ఓటింగ్ ప్రక్రియ



ఇంటి వద్దనే ఓటు హక్కును వినియోగించుకొంటున్న వృద్ధురాలు

చిత్తూరు, మే 6 ప్రభాతవార్త:

ఎలక్షన్ కమీషన్ మార్గదర్శకాల మేరకు 85 సంవత్సరాలు పైబడిన వృద్ధులు, వికలాంగులకు ఇంటి వద్దనే ఓటు హక్కు కల్పించే ప్రక్రియ సోమవారం జిల్లాలో సజావుగా కొనసాగింది. జిల్లా వ్యాప్తంగా హోమ్ ఓటింగ్ కోసం 566 మంది దరఖాస్తులు చేసుకొన్నారు. ఈ క్రమంలో రామకుప్పం మండలం చెల్దిగానిపల్లిలో వికలాంగురాలు, నగరి అర్బన్ పరిధిలో ఒక వయోవృద్ధురాలు, చిత్తూరు అర్బన్ పరిధిలో ఒక వయో వృద్దుల దంపతుల ఇళ్ళకు వెళ్ళి రెవెన్యూ అధికారులు ఓట్లను సేకరించారు. హోమ్ ఓటింగ్ ప్రక్రియ జిల్లా వ్యాప్తంగా మంగళవారం వరకు కొనసాగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సగిలి షన్మోహన్ పేర్కొన్నారు.

# సార్వత్రిక ఎన్నికలకు సర్వం సిద్ధం : కలెక్టర్

## రెండో రోజు 2199మంది పోస్టల్‌బ్యాలెట్

తొట్టంబేడు, మే 6 ప్రభాతవార్త

సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి సర్వం సిద్ధం చేశామని జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ అన్నారు. పట్టణంలోని స్కిట్ కళాశాలలో జరుగుతున్న పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను పరిశీలించారు. ఆర్ఓ రవిశంకర్‌రెడ్డితో కలసి పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ విధానం ఎలా జరుగుతుంది, సదుపాయాల విషయాలపై ఆరాతీశారు. తొలిరోజు పోస్టల్‌బ్యాలెట్ బ్వారా 1561మంది వినియోగించుకోగా సోమవారం 2199 మంది వినియోగించుకున్నారు. ఎక్కడ అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో పోలింగ్ జరుగుతుందని ఆర్ఓ తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో ఫారం–12 ఇవ్వని వారికి పోలింగ్ కేంద్రాల్లో జరుగుతుందని తెలిపారు.దీని ద్వారా పోస్టల్‌బ్యాలెట్ ద్వారా పోలింగ్ నిర్వహించబడుతుందని నేడు 12 ఫారం అందజేసి ఉద్యోగులు తమ ఓటు హక్కును పోస్టల్‌బ్యాలెట్ ద్వారా ఓటు హక్కుని వినియోగించుకోవాలని కోరారు. ఈనెల 13వతేదీన జరిగే పోలింగ్‌కు అన్ని సంసిద్ధం చేశామని పోలింగ్ కేంద్రాల వద్ద కేంద్ర బలగాలు మరియు పోలింగ్ అధికారులతో ప్రశాంత వాతావరణ ఎన్నికల్లో ఓటర్లు నిర్భయంగా ఓటుహక్కును వినియోగించుకోవాలని కోరారు. ఓటర్లను ప్రలోబపెట్టే అంశాలను గుర్తించి వారిని అదుపులోకి తీసుకోవాలన్నారు. అనంతరం స్కిట్ కళాశాలలో జరుగుతున్న పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను పరిశీలించి ఆర్ఓకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం మాక్‌పోలింగ్ ప్రక్రియను పరిశీలించి ఈవిఎంలు ఎలా పనిచేస్తున్నాయో లేదా తెలుసుకున్నారు. స్ట్రాంగ్‌రూంపు పరిశీలించడంతో పాటు ఇక్కడ సిబ్బందికి పలుూచనలు చేసి పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అన్నింటిని సిద్ధం చేసుకోవాలని ఆర్ఓకు సూచించారు. కలెక్టర్‌తో పాటు ఆర్ఓరవిశంకర్‌రెడ్డి, డిఎస్పీ ఉమామహేశ్వరరెడ్డిలు ఆధ్వర్యంలో సిఐలు నరసింహరావు, అజయ్‌కుమార్, రారాజు, ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.



స్కిట్ కళాశాలలో స్ట్రాంగ్‌రూంను పరిశీలించిన అనంతరం ఆర్ఓకు సూచనలిస్తున్న కలెక్టర్

## ఎండలు భగ భగ
# దేవాలయం వెలవెల





నిర్మానుష్యంగా మారిన తేరువీధి దృశ్యం

శ్రీకాళహస్తి,మే 6 ప్రభాతవార్త

తూర్పు మండలాల్లో ఎండలు దడపుట్టిస్తున్నాయి.ఉదయం ఆరు గంటల నుంచే భానుడు తమ ప్రతాపాన్ని చూపుతున్నాడు.ఓ వైపు ఎండలు మరో వైపు సెగ,ఇంకో వైపు వడగాల్పులతో జనం సతమతమౌతున్నారు.దీనికి తోడు నిత్యం విద్యుత్ సరఫరాకు అంతరాయం కల్గుతుంది.దాంతో ఇళ్ళలో కూడా ఉండలేని దుస్థితి చోటు చేసుకుంది.ఇక ప్రతి ఇంటిలోనూ, దుకాణంలోనూ,అతిథి గృహాల్లోనూ ఎసిలు వాడటంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.వృద్దులు స్వామీ ఇదేం ఎండులు గడచిన 60 సంవత్సరాల్లో ఎప్పుడూ ఇలాంటి ఎండలు చూడలేదే అంటూ వాపోతున్నారు.ఓ వైపు ఎండ సెగలు మరో వైపు వడగాల్పులతో తల్లడిల్లుతున్నారు. ఇక ఆలయానికి వచ్చే పసిబిడ్డల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారుతుంది. స్వామి అమ్మవార్ల గర్భగుడిల వద్ద ఎసిల పనితీరు అంతంత మాత్రంగానే ఉంది. దానిని గురించి పట్టించుకునేదిక్కు లేదు. ఇక్కడ ఎసిల నిర్వహణ బాధ్యతను ఓ అస్మదీయునికి అప్పగించారు. ఆయన లేబిల్ బ్రాండ్‌వి తగిలించి సొమ్ములు చేసుకుంటున్నారు. ఆలయ ఆదాయాలే కాకుండా వ్యాపారాలు ౕకూడా చతికిల పడ్డాయి. ప్రతి రోజూ మధ్యాహ్నం పట్టణంలోని వ్యాపారసంస్థలన్ని మూత పడుతున్నాయి. ఇక ఆలయం మీద ఆధారపడి జీవిస్తున్న చిరు వ్యాపారుల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది.ఇక శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తి శ్రద్దలతో వచ్చే భక్తులు సమాచారం కేంద్రం వద్ద బస్సులు దిగుతారు. ఇక్కడ ట్రాపిక్ సమస్య అంటూ పాత జయరామారావు పార్కు వద్ద తిరుపతి వైపు నుంచి వచ్చే బస్సులను ఆపి ప్రయాణీకులు,భక్తుల్ని దించేస్తున్నారు. దేవస్థానం కనీసం చలువ పందిళ్లు వేస్తే అయినా బాగుంటుంది.కనీసం బిక్షాల గాలిగోపురం వద్ద పందిళ్ళుఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

ఫోటో–ఎస్‌కెహెచ్‌టి–3

# చిత్తూరులో 1,931 ప్రభుత్వ ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటింగ్

### - నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు



చిత్తూరు, మే 6 ప్రభాతవార్త:

పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తులు చేసుకోలేకపోయిన ఉద్యోగులు నియోజకవర్గ ఫెసిలిటేషన్ సెంటర్‌లో మంగళ, బుధవారాల్లో పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవచ్చునని చిత్తూరు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు అన్నారు. జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశపు హాలులో పోస్టల్ బ్యాలెట్ వినియోగంపై విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జెసి మాట్లాడుతూ చిత్తూరు అసెంబ్లీ నియో జకవర్గ పరిధిలో ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి రెండు రకాల పోస్టల్ బ్యాలెట్ వినియోగిం చుకోవడం జరుగుతుందన్నారు. ఫారం–12ఇ ద్వారా 2,681 మంది పిఓలు, ఎపిఓలు, ఓపిఓలు, మైక్రో పరిశీలకులు, అత్యవసర సర్వీసుల సిబ్బందికి ఫారం–డి ద్వారా 623 మందికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. ఇందులో 1,931 మంది పిఓలు, ఎపిఓలు, ఓపిఓలు, మైక్రో పరిశీలకులు, ఆర్టీసీ, పోలీస్ సిబ్బంది, అత్యవసర సర్వీసుల సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకొన్నారన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం, సిఇఓ ఉత్తర్వుల మేరకు ఎన్నికల విధుల్లో పాల్గొనే ప్రభుత్వ ఉద్యోగులు మే 1 నాటికి ఫారం–12ఇ ద్వారా దరఖాస్తులు చేసుకొన్న వారందరికీ పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. అలాగే ఎన్నికల విధుల్లో వుండి జిల్లాలో ఓటు హక్కు కలిగి మే 1 నాటికి దరఖాస్తు చేసుకోలేకపోయిన వారికి నియోజకవర్గ ఫెసిలిటేషన్ సెంటర్‌లో సోమ, మంగళవారాల్లో పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవచ్చునన్నారు. చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గంకు సంబంధించి స్థానిక పివికెఎన్ డిగ్రీ కళాశాల ఫెసిలిటేషన్ సెంటర్‌లో ఆరు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవచ్చునని సూచించారు. పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకొని వారిలో కొన్ని కారణాలతో పోస్టల్ బ్యాలెట్ తిరస్కరించబడితే అలాంటి వారు ఓటరు ఐడి కార్డులు చూపించి సోమ, మంగళవారాల్లో ఫెసిలిటేషన్ సెంటర్‌లో ఫారం–12ఇతో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవచ్చునన్నారు.

# మృత్యుంజయ అభిషేకాలు : నిత్యకళ్యాణోత్సవంతో పునీతం



శ్రీకాళహస్తి,మే 6 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయం సోమవారం భక్తులతో కిట కిటలాడింది. ఆలయంలో సోమవారం శివయ్యకు ప్రీతి పాత్రమైన రోజు కాబట్టి దూర ప్రాంతాలు పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు అభిషేకాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు.దాంతో శివయ్యకు విశేష సంఖ్యలో అభిషేకాలు నిర్వహించారు.కాగా ఆలయంలో నిత్యకళ్యాణం పచ్చ తోరణంలా పూజలు అభిషేకాలు నిర్వహించబడుతుంది. ఓ వైపు స్వామి అమ్మవార్లకు అభిషేకాలతో పాటు రాహుకేతుదోష నివారణ పూజలు, శనీశ్వరునికి ప్రత్యేకాభిషేకాలు, ఇక స్వామి అమ్మవార్లకు నిత్యకళ్యాణం, మృత్యుంజయస్వామికి అభిషేకాలతో పునీతమౌతుంది.

**నిత్యకళ్యాణంకు విశేష స్పందన:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రవేశిస్తే ఎనలేని మధురానుభూతి కల్గుతుంది.ఇక్కడి ఆలయ నిర్మాణామో స్వామి అమ్మవార్ల మహాత్మ్యమో కాని ఆలయంలోని కంచుగడప దాటితే ఇక బయటి ప్రపంచం గుర్తుకురాదు. ఆద్మాత్మిక చింతక కల్గుతుంది. ఇక ఆలయంలో ప్రవేశిస్తూనే ఎదురుగా చిన్మయముద్ర కల్గిన గురు దక్షిణామూర్తి దర్శనం లభిస్తుంది. ఇక ఎడమవైపును ఆకాశ గణపతి, ఆకాశ గంగ దర్శనం లభిస్తుంది. పక్కనే స్వామి అమ్మవార్ల విగ్రహాలను ఏర్పాటు చేసి నిత్యకళ్యాణం నిర్వహిస్తున్నారు. సోమవారం ఆలయంలోని స్వామి అమ్మవార్ల నిత్యకళ్యాణోత్సవానికి విశేష స్పందన వచ్చింది.గణపతి పూజలు, నవగ్రహ పూజలు, యజ్ఞోపవేత పూజలు, మాంగల్య ధారణ కార్యక్రమూలు నిర్వహించారు.

**మృత్యుంజయునికి షోడషాభిషేకాలు:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన మృత్యుంజయస్వామికి సోమవారం ప్రత్యేకాభిషేకాలు, అలంకారాలు నిర్వహించారు. ఆలయంలో వారంలో ప్రతి రోజూ ఏదో ఉత్సవం నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం నుంచి వైభవంగా పూజలు నిర్వహించారు.ఇక్కడి మృత్యుంజయ స్వామి ఆలయంలో వర్షాభావంతో ఈ ప్రాంతాలు తల్లడిల్లుతున్నపుడు ఇక్కడ స్వామికి పూజలు నిర్వహించే వారు.ఎవరైనా ప్రాణాపాయ స్థితిలో ఉన్నపుడు నివృత్తి కోసం పూజలు నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో సోమవారం శివయ్యకు ప్రీతిపాత్రమైన రోజు కాబట్టి షోడషాభిషేకాలు నిర్వహించారు. స్వామికి పాలు, పంచామృతం, చందనం, విభూది, పర్చకర్పూరంతో అబిషేకాలు నిర్వహించారు.ఈ అభిషేకాలకు భక్తుల నుంచి విశేష స్పందన వచ్చింది. అనంతరం పలు రకాల సుగంధ పరిమళపుష్పాలు,గజమాలలు, వెండి నాగాభరణలతో శోభాయమానంగా అలంకరించి ధూప,దీపనైవేద్యాలను మహా మంగళ హారతులిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.

# జాగ్రత్తగా ఇవిఎంల కమిషనింగ్

## - జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు

**చిత్తూరు, మే 6 ప్రభాతవార్త:**
ఇవిఎంల కమిషనింగ్‌ను జాగ్రత్తగా నిర్వహించాలని చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు పేర్కొన్నారు. చిత్తూరు పివికెఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం రాజకీయ పార్టీల ప్రతినిధులు, నామినేషన్లు దాఖలు చేసిన అభ్యర్థులు, ఏజెంట్ల సమక్షంలో చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గానికి సంబంధించి(చిత్తూరు అసెంబ్లీ స్థానం) ఇవిఎంల కమిషనింగ్ నిర్వహించారు. జెసి మాట్లాడుతూ చిత్తూరు అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 226 పోలింగ్ కేంద్రాల్లో ఈ నెల 13వ తేదీ పోలింగ్ రోజు ఉపయోగించే ఇవిఎం మిషన్లకు సంబంధించి బ్యాలెట్ యూనిట్‌లో గుర్తులతో కలిగిన బ్యాలెట్ పేపర్, వివి ప్యాట్ నందు అభ్యర్థులకు కేటాయించిన గుర్తులు అమర్చడం, కంట్రోల్ యూనిట్ నందు అభ్యర్థుల సంఖ్య ఎలాంటి చిన్న తప్పు జరుగకుండా సెట్ చేయాలన్నారు. అలాగే ఒక రౌండ్‌కు 33 టేబుల్స్ చొప్పున మొత్తం 9 రౌండ్లలో చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గంకు సంబంధించి ఇవిఎంల కమిషనింగ్ పూర్తి చేయడం జరుగుతుందన్నారు. బ్యాలెట్ యూనిట్ నందు బ్యాలెట్ పేపర్, కంట్రోల్ యూనిట్ నందు అభ్యర్థుల సంఖ్యను, వివి ప్యాట్లలో అభ్యర్థులకు కేటాయించిన గుర్తులు అమర్చిన అనంతరం అడ్రగ్ బ్యాగ్, సీలు వేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్‌ఓలు, నగర పాలక సంస్థ కమీషనర్ డాక్టర్ జె.అరుణ, చిత్తూరు, గుడిపాల తహసిల్దార్లు శ్రీనివాసులు, విజయలక్ష్మిలు, సెక్టోరియల్, రూట్ ఆఫీసర్లు, నామినేషన్లు దాఖలు చేసిన అభ్యర్థులు, ఏజెంట్లు, బెల్ కంపెనీ ఇంజనీర్లు, తదితరులు పాల్గొన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## స్పెషల్ పోలీస్ పరిశీలకులను కలిసిన ఎస్పీ

**చిత్తూరు, మే 6 ప్రభాతవార్త:**
రాష్ట్ర ఎన్నికల స్పెషల్ పోలీసు అబ్సర్వర్‌గా నియమితులైన రిటైర్డ్ డిజిపి దీపక్ మిశ్రాను సోమవారం చిత్తూరులోని ఓ ప్రైవేటు హోటల్‌లో ఎస్పీ విఎన్ మణికంఠ చందోలు మర్యాద పూర్వకంగా కలిశారు. 2024 సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎలక్షన్ కమీషన్ ఆఫ్ ఇండియా రాష్ట్రానికి రిటైర్డ్ డిజిపి దీపక్ మిశ్రాను రాష్ట్ర స్పెషల్ పోలీస్ అబ్సర్వర్‌గా నియమించింది. ఈ మేరకు చిత్తూరుకు విచ్చేసిన పోలీస్ స్పెషల్ పరిశీలకులు దీపక్ మిశ్రాను ఎస్పీ విఎన్ మణికంఠ చందోలు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం చిత్తూరు పోలీస్ గెస్ట్‌హౌస్‌లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఎన్నికల పరిశీలకులు, కలెక్టర్, ఎస్పీ, పోలీసు సబ్ డివిజన్ అధికారులతో పోలీస్ స్పెషల్ పరిశీలకులు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికలు పారదర్శకం, సజావుగా నిర్వహించడమే లక్ష్యంగా విధులు నిర్వర్తించాలన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల పోలింగ్ నిర్వహించేలా అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్టుల వద్ద క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించాలని, అక్రమ రవాణా అడ్డుకట్టకు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ఎన్నికల నియమ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై సత్వరం చర్యలు చేపట్టాలన్నారు.

## పూతలపట్టు అసెంబ్లీకి 1,546 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు నమోదు

**కాణిపాకం, మే 6 ప్రభాతవార్త:**
పూతలపట్టు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో సోమవారం నాటికి ఎన్నికల పోలింగ్ విధుల్లో పాల్గొంటున్న ఉద్యోగులు, సిబ్బంది 1,546 పోస్టల్ బ్యాలెట్ ఓట్లను నమోదు చేశారు. పూతలపట్టు జడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రంలో ఉద్యోగులు, సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకొన్నారు. ఈ మేరకు ఆది, సోమవారాల్లో కలిపి పూతలపట్టు మండలంకు సంబంధించి 400 ఓట్లు, ఐరాల 351 ఓట్లు, తవణంపల్లి 388 ఓట్లు, బంగారుపాళ్యం 453 ఓట్లు, యాదమరి మండలానికి 274 ఓట్లు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఉద్యోగులు ఓటు హక్కును వినియోగించుకొన్నారు. నియోజకవర్గంలో బంగారుపాళ్యం మండలంలో ఉద్యోగులు అత్యధికంగా 453 మంది ఓటు హక్కును వినియోగించుకోగా యాదమరి మండలం నుండి అత్యల్పంగా 274 మంది ఓటు హక్కును వినియోగించుకొన్నారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## 49 హోమ్ ఓటింగ్ ఓట్లు పోల్

**చిత్తూరు, మే 6 ప్రభాతవార్త:**
చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో సోమవారం 49 హోమ్ ఓటింగ్ ఓట్లను నమోదు చేశారు. చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 76 మంది హోమ్ ఓటింగ్ కోసం దరఖాస్తు చేసుకొన్నారు. సోమ, మంగళవారాల్లో హోమ్ ఓటింగ్ నిర్వహించడానికి ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేపట్టింది. ఈ మేరకు చిత్తూరు నియోజకవర్గ పరిధిలో సోమవారం ఎన్నికల అధికారులు మూడు టీమ్‌లను ఏర్పాటు చేసి హోమ్ ఓటింగ్ కార్యక్రమంను నిర్వహించారు. హోమ్ ఓటింగ్‌కు దరఖాస్తు చేసుకొన్న వారి ఇళ్ళ వద్దకు అధికారులు వెళ్ళి వారి నుండి ఓటును సేకరించి భద్ర పరిచారు. చిత్తూరు నియోజకవర్గ పరిధిలో మరో 27 హోమ్ ఓటింగ్ ఓట్లను మంగళవారం పోల్ చేయడానికి అధికారులు సిద్ధమయ్యారు.

## టిడిపిలోకి వలసలు



**శ్రీకాళహస్తి, మే 6 ప్రభాతవార్త**
శ్రీకాళహస్తి టిడిపిలోకి వలసల వెల్లువ కొనసాగుతోంది. సోమవారం రేణిగుంట మండలం యలమండ్యం పంచాయతీ సిడబ్ల్యుసి గోడౌన్, కరకంబాడి పంచాయతీ, మామండూరు పంచాయతీల నుంచి సుమారు 200మంది నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఎంఎల్ఏ అభ్యర్థి బొజ్జలవెంకటసుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశంపార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి పార్టీకండువా కప్పి సుధీర్‌రెడ్డి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో సర్పంచ్ చిత్తూరు జయమ్మ, ఉపసర్పంచ్ మురగయ్య, వార్డు సభ్యులు జిలేక, అఫ్రాజ్, మురగయ్య, సుశీలమ్మ, విశ్వనాథ్‌యాదవ్, కార్తీక్‌యాదవ్, గోపియాదవ్, శివయాదవ్, గురుయాదవ్, జీవన్‌యాదవ్, వెంకటేశ్వర్లు, బుజ్జి, శివ, దొరబాబు, నజీర్, గిరి, ప్రభాకర్, జ్యోతి, లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మంకలదొడ్డిలో ఆత్మీయ సమావేశం



**కుప్పంరూరల్, మే 6 ప్రభాతవార్త**
కుప్పం ప్రజల కుటుంబసభ్యుడు తెదేపా అధినేత చంద్రబాబునాయుడు అని ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. సోమవారం మంకల దొడ్డిలో జరిగిన ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రానికి అంతా ఒక మేనిఫెస్టో అయితే కుప్పానికి రాష్ట్రంతో పాటు ఇరవై అంశాలతో కూడిన మేనిఫెస్టోను అమలు చేయడం జరుగుతుందన్నారు. ఆయన చేసిన అభివృద్ధి గ్రామాల్లో శిలాఫలకాలే చెబుతాయన్నారు. కార్యక్రమాల్లో మండల టిడిపి అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్, ఎవి రవి, బిసి సెల్ అధ్యక్షుడు మురళి, యూనిట్ ఇన్‌చార్జ్ వల్లెప్ప, పళని, మురుగన్, కనకరాజ్, మునిరాజులు, మునెప్ప, మురళి పాల్గొన్నారు.

## ప్రభుత్వాస్పత్రిలో రోగులకు పాలు,పండ్లు పంపిణీ

**వి.కోట, మే 6 ప్రభాతవార్త**



వి.కోట ప్రభుత్వాస్పత్రిలో రోగులకు సోమవారం ఎండిహెచ్ ఫౌండేషన్ అధినేతపవన్ కళ్యాణ్ పాలు, పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. అతని కుమార్తె మనీషా జన్మ దినం సందర్భం గా ఆయన ఈ కార్యక్రమం చేపట్టారు మెడి కల్ ఆఫీసర్ డా॥ మురళీధర్, డా॥ సల్మా, సంస్థ సభ్యులు శివశంకర్, పురుషోత్తం, హేమంత్ పాల్గొన్నారు.

## రెండో రోజు 514 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు పోలింగ్



**కుప్పం, మే 6 ప్రభాతవార్త**
సార్వత్రిక ఎన్నికలకు సంబందించి రెండో రోజు సోమవారం కుప్పంలో 514మంది పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ను సద్వినియోగం చేసుకున్నట్లు రిటర్నింగ్ అధికారి శ్రీనివాసులు తెలిపారు. మొత్తం 1566దరఖాస్తులు రాగా ఆదివారం 908మందికి గాను 720మంది పోస్టల్ ఓట్లు వేశారన్నారు. సోమవారం 658ఓట్లకు గాను 514మంది ఓట్లు వేశారని 79శాతం మేర పోలింగ్ జరిగినట్లు ఆయన తెలిపారు. కాగా హోమ్ ఓటింగ్‌కు 124మంది దరఖాస్తు చేసుకోగా 78మంది ఓట్లు వేశారని వాటిని కూడా పోస్టల్ బ్యాలెట్ కింద లెక్కించినట్లు రిటర్నింగ్ అధికారి తెలిపారు.

## ఎన్నికల ప్రచారంలో ఉద్రిక్తత

### - వైకాపా..తెదేపా నేతల మధ్య వాగ్వివాదం



**రామకుప్పం, మే 6 ప్రభాతవార్త**
మండలంలోని బళ్ల గ్రామంలో సోమవారం కొంత ఉద్రిక్తత ఏర్పడింది. వైకాపా, తెదేపా కార్యకర్తలు జెండాలు పట్టుకుని ఒక్కసారిగా ఎదురయ్యారు. ఈసందర్భంగా కార్యకర్తల మధ్య వాగ్వివాదం జరిగింది. విషయం తెలుసుకున్న ఎస్సై శివకుమార్ ఇరు పార్టీల నేతలకు సర్దిచెప్పారు. కవ్వింపు చర్యలకు ఎవరైనా పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. సాయంత్రం దాకా గ్రామంలో పరిస్థితిని ఎస్సై పర్యవేక్షించారు.

## మద్యం స్వాధీనం - ఒకరి అరెస్టు

**బంగారుపాళ్యం, మే 6 ప్రభాతవార్త:**
మండలంలోని టేకుమంద గ్రామంలో అక్రమంగా నిల్వ వుంచిన కర్నాటక మద్యంను చిత్తూరు రూరల్ ఎక్సైజ్ అధికారులు స్వాధీనం చేసుకొన్నారు. గ్రామానికి చెందిన ప్రకాష్‌ను అరెస్టు చేసి అతని వద్ద వున్న 96 క్వాటర్ బాటిళ్ళ అక్రమ కర్నాటక మద్యంను స్వాధీనం చేసుకొన్నట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇన్స్‌పెక్టర్ హరికృష్ణ తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఐ నాగరాజు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# కుప్పంలో వైకాపా అరాచకాలపై ఎన్నికల కమీషన్‌కు ఫిర్యాదు

### - ఎమ్మెల్సీ, సమన్వయ కమిటీ ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్

**కుప్పం, మే 6 ప్రభాతవార్త**
కుప్పంలో వైకాపా అరాచకాలపై ఎన్నికల కమీషన్‌కు ఫిర్యాదు చేశామని, వీటిపై పోలీసులు తగు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ, సమన్వయ కమిటీ ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కుప్పం మండలం నాయనూరు, కొటాలూరు పంచాయతీల్లో తెదేపా జెండాలు కట్టారని తమ పార్టీ కార్యకర్తలపై దాడులకు తెగబడ్డారన్నారు. కుప్పంలో తెదేపా అధినేత చంద్రబాబునాయుడు నామినేషన్ దాఖలు కార్యక్రమం చూసి వైకాపా



శ్రేణులకు కడుపు రగిలిపోయిందన్నారు. ఆరోజు 35వేలమంది తరలివచ్చారని అదే వైకాపా నామినేషన్ నాడు ఇతర ప్రాంతాలనుంచి జనాన్ని తరలించారన్నారు. కుప్పం అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమని ప్రజలు కూడా చంద్రబాబుకు లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపించాలని ఎదురుచూస్తున్నారన్నారు. కేంద్ర, రాష్ట్రాల్లో ఎన్డీయే కూటమి అధికారంలో రావడం తథ్యమన్నారు. ఈనెల 7,8తేదీల్లో కుప్పంలో చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనమ్మ పర్యటన విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో మున్సిపల్ టిడిపి అధ్యక్షుడు రాజ్‌కుమార్, రాష్ట్ర నేత కాణిపాకం వెంకటేష్, క్లస్టర్ ఇన్‌చార్జ్ రవి పాల్గొన్నారు.

# గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

## విద్యార్థులు కమ్యూనికేషన్ స్కిల్స్‌ను పెంపొందించుకోవాలి

### నెల్లూరు వైసిపి ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డి




**గూడూరు, మే 6, ప్రభాతవార్త**
విద్యార్థినీ విద్యార్థులు కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించుకున్నప్పుడే భవిష్యత్తు ఉంటుందని ఏ రంగంలోకి వెళ్లిన దానిలో ఉన్నత స్థాయికి ఎదిగేందుకు కష్టపడాలని నెల్లూరు వైసిపి ఎంపి అభ్యర్థి విజయసాయి రెడ్డి సూచించారు. గూడూరు పట్టణ సమీపంలోని ఆదిశంకర ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు మోటివేషన్ సమావేశం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిధిగా నెల్లూరు వైసిపి ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డి ఫేస్ మాస్కులు ధరించి వినూత్నంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా విజయ్ సాయి రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదిగేందుకు ఇంజనీరింగ్ విద్యార్థి దశ ఎంతో కీలకమని కమ్యూనికేషన్ స్కిల్స్ అన్ని భాషల్లో పట్టు ఉండాలని అప్పుడే ఏ రంగంలో అయినా రాణించవచ్చని తెలిపారు. అనంతరం ఆదిశంకర ఇంజనీరింగ్ కళాశాల ఛైర్మన్ వంకి పెంచలయ్య మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో మొదటిసారిగా ఓటు హక్కు చాలా మంది వినియోగించుకుంటున్నారని విజ్ఞతతో ఆలోచించి మంచి నాయకుడిని ఎన్నుకోవాలని కోరారు. విజయసాయిరెడ్డిని కళాశాల యాజమాన్యం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ మోహన్, ప్రిన్సిపాల్ ధనుంజయ, ఏవో రామయ్య, హెచ్‌ఓడిలు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## టిడిపిలోకి 200 కుటుంబాలు చేరిక

**గూడూరు, మే 6, ప్రభాతవార్త**



గూడూరు పట్టణంలోని అశోక్ నగర్ ఉన్న టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పాశం సునీల్ కుమార్ నివాసం వద్ద చిల్లకూరు మండలం కలవకొండ గ్రామానికి చెందిన 200 కుటుంబాలు కోట మండలం ఉత్తమ నెల్లూరు గ్రామానికి చెందిన యువకులు టిడిపి పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేశ్వర రెడ్డి, లింగారెడ్డి, రాజశేఖర్, వెంకటేశ్వర్లు, మురళి ప్రసాద్, బాబు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు కృత్రిమ చేతులు



**గూడూరు, మే 6, ప్రభాతవార్త**
రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరిలో ఈ నెల 19 నుండి 26 వరకు జరిగే ఉచిత కృత్రిమ చేతులు అమర్చే కార్యక్రమాన్ని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ మయూరి శ్యామ్ యాదవ్ పేర్కొన్నారు. హెల్ప్ లైన్ నెంబర్ 7207403150 నెంబర్‌కి ఫోన్ చేసి మీ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని దివ్యాంగులు సద్విని యోగం చేసుకోవాలని తెలిపారు.

## చంద్రబాబును ప్రజలు నమ్మరు

**కోట, మే 6 ప్రభాతవార్త**
ఎన్నికల్లో చంద్రబాబు ఎన్నో హామీలిచ్చినా ప్రజలు నమ్మే స్థితిలో లేరని పుచ్చలపల్లి జలసంఘం మాజీ అధ్యక్షులు దువ్వూరు వెంకటరమణారెడ్డి అన్నారు. ఆయన సోమవారం సాయంత్రం మండల పరిధిలోని ఉచ్చువారిపాలెం గ్రామంలో విలేఖరులతో మాట్లాడుతూ 2014 నుంచి 2019 వరకు 600 హామీలిచ్చి ఒక్కటి కూడా నెరవేర్చలేదని చెప్పారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన పాదయాత్రలో ఇచ్చిన హామీలను 99 శాతం అమలు చేశారని గుర్తు చేశారు. ఆయన వెంట సిద్ధవరం సొసైటీ ఛైర్మన్ పాదర్తి రాధాకృష్ణారెడ్డి, శివలింక సుధాకర్ తదితరులు ఉన్నారు. అంతకు ముందు అక్కడ గ్రామంలో దువ్వూరు రమణారెడ్డికి ప్రజలు ఘనస్వాగతం పలికారు.

## బీసీల అభివృద్ధి జగన్‌తోనే సాధ్యం

### రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు



**గూడూరు, మే 6, ప్రభాతవార్త**
బీసీలకు న్యాయం జగనన్నతోనే సాధ్యమని త్వరలో జరగబోవు ఎన్నికల్లో బీసీలందరూ వైకాపాను గెలిపించాలని రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు కోరారు. గూడూరు పట్టణంలోని సాయి నగర్‌లో ఏర్పాటై ఉన్న పీవీఆర్ కళ్యాణ మండపంలో సోమవారం జయహో బీసీల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ ఆత్మీయ సమావేశానికి నియోజకవర్గం నుండి విరివిగా బీసీల నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు. ఈ సదస్సుకు హాజరైన రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు, ఎంపి అభ్యర్థి గురుమూర్తి, ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్, స్వచ్ఛ ఆంధ్ర సంస్థ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ, బీసీ సంఘం నేత ఆర్. కృష్ణయ్య, ఎమ్మెల్సీ పోతుల సునీత తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు బొమిడి శ్రీనివాసులు, జెసిఎస్ నియోజకవర్గ కన్వీనర్ చేవూరు విజయమోహన్ రెడ్డి, నాయకులు నాశిన నాగులు, బాలిబోయిన రమేష్, మండ్ల సురేష్ బాబు, సురేష్ రెడ్డి, రాజేష్, కోదండరామయ్య, షంషీర్, సాయి, మగ్దూం, మోహిద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## నరసయ్య మృతి తీరని లోటు

### మాజీ మంత్రి రాజ్యలక్ష్మి

**బాలాయపల్లి, మే 6, ప్రభాతవార్త**



వెంకటగిరి నియోజకవర్గంలో డక్కిలి మండలం చికిరేనిపల్లిలోని వైసిపి నాయకులు చిన్న రాజా, శ్రీనివాసులు తండ్రి చాట నరసయ్య మృతి తీరనిలోటు అని మాజీ మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మి తెలిపారు. నరసయ్య భౌతికాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. నరసయ్య మృతి బాధాకరమని అన్నారు. కుటుంబ సభ్యులను ఓదార్చి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేసారు. ఆమె వెంట సొసైటీ అధ్యక్షులు దశరథ రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు రెండవ రోజు పోలింగ్ నిర్వహణ




**వెంకటగిరి టౌన్, మే 6, ప్రభాతవార్త**
విశ్వదయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విధుల్లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులకు రెండవ రోజు పోలింగ్ నిర్వహించారు. 1792 మంది ఉద్యోగులకు ఏడు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసారు. ఉద్యోగులందరూ వచ్చి పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించారు. మూడు రోజులు పాటు ప్రభుత్వ ఉద్యోగులకు పోలింగ్ నిర్వహిస్తున్నారు. మొదటి రోజు 1240 ఓట్లు పోయాయి. ఎసెన్షియల్ సర్వీస్ 62 ఓట్లు ఉండగా 16 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. సిఐ సంగమేశ్వర రావు బందోబస్తు నిర్వహించారు.

## మాజీ సర్పంచ్ టిడిపిలో చేరిక

**వాకాడు, మే 6, ప్రభాతవార్త**



జువ్వినట్టు పంచాయితీ మాజీ సర్పంచ్ విన్నామల ద్వారకనాథ్ రెడ్డి సోమవారం ముట్టెంబాక గ్రామంలోని గూడూరు టిడిపి అభ్యర్థి సునీల్ కుమార్ సమక్షంలో పార్టీ కండువా కప్పుకుని చేరారు. వాకాడు మండలం కొండాపురం, కాశిపురం, జువ్వినట్టు, ముట్టెంబాక పంచాయితీ గ్రామాలలో వైసిపి నాయకులు సునీల్ కుమార్ సమక్షంలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మధు రెడ్డి ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి, మాజీ జడ్పిటిసి సభ్యురాలు ప్రమీల, తిరుమూరు శ్రీనివాసులు రెడ్డి, దయాకర్, తీపలపూడి రమణయ్య, మోహన్ నాయుడు, వేణు నాయుడు, గోపి నాయుడు, కృష్ణయ్య, సురేంద్ర, విజయ్ శేఖర్ రెడ్డి, చరణ్ రెడ్డి మాజీ సర్పంచ్ ప్రసాద్ రెడ్డి, రాజా, రవి, మల్లికార్జున్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, కార్తీక్, గౌస్ భాషా, రామచంద్రయ్య పాల్గొన్నారు.

## గూడూరు డిఎస్‌పి ఆఫీసు ముందే ఆందోళన చేపడతాం

### మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్

**వాకాడు, మే 6, ప్రభాతవార్త**
వైసిపి నాయకులు కళ్ళముందే డబ్బులు పంచుతున్న, ఇన్నోవా కార్లో డబ్బులతో తిరుగుతున్న, వారిని వదిలేసి పట్టించేందుకు తెలియజేసిన టిడిపి నాయకులపై కేసులు పెడతారా ఇది ఎంత వరకు న్యాయం అవసరమైతే ఆఫీసు ముందు ఆందోళన చేపడతామని గూడూరు మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ హెచ్చరించారు. సోమవారం వాకాడు మండలం కొండాపురం గ్రామంలో స్థానిక విలేకరులతో సునీల్ కుమార్ మాట్లాడుతూ ఎంప్లాయిస్ పోస్టల్ బ్యాలెట్ వద్ద విచ్చలవిడిగా వైసిపి నాయకులు జేబులో డబ్బులు పెట్టుకుని తిరుగుతున్న పట్టించుకోకపోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. గూడూరు డిఎస్పి సూర్య నారాయణ రెడ్డి పనితీరుపై ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ మండిపడ్డారు. అదే విధంగా డిఎస్పీతో పాటు ఇద్దరు సిఐలు ఒక ఎస్ఐ వైసిపి కోసం పనిచేస్తున్నారన్నారని విమర్శించారు. తాను ఈసీకి డిఎస్‌పి సూర్యనారాయణ రెడ్డి మీద ఫిర్యాదు చేస్తున్నట్లు సునీల్ కుమార్ తెలిపారు.

## రెడ్డిపాలెం గ్రామస్తులు వైసిపిలో చేరిక

**వాకాడు, మే 6, ప్రభాతవార్త**



వాకాడు మండలం తీర ప్రాంత గ్రామమైన రెడ్డిపాలెం గ్రామస్తులు సోమవారం గూడూరు వైకాపా అభ్యర్థి మేరిగ మురళీధర్, వైకాపా సీనియర్ నాయకుడు కొడవలూరు దామోదర్ రెడ్డిలు సమక్షంలో వైకాపా కండువా కప్పుకొని పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్, వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి కేసులో ముద్దాయికి మూడేళ్లు జైలు

**గూడూరు, మే 6 ప్రభాతవార్త**
గంజాయి కేసులో ముద్దాయికి మూడు సంవత్సరాలు జైలు శిక్ష, పది వేలు జరిమానా నెల్లూరు జిల్లా కోర్టు తీర్పు నిచ్చింది. గత సంవత్సరంలో గూడూరు పట్టణంలోని గాంధీ నగర్‌లోని జయదీప్ అను వ్యక్తి వద్ద 1.100 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుని, ఎస్ఈబిసిఐ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో చార్జ్ షీట్ దాఖలు చేయగా ఎస్ఈబి ఇన్స్పెక్టర్ శేషమ్మ, హెడ్ కానిస్టేబుల్ ఎం. కిరణ్ సింగ్ వాదనలు వినిపించడం జరిగింది. ప్రభుత్వ లాయర్ రమణారెడ్డి కేసును వాదించారు.

## కొనసాగుతున్న పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ

**గూడూరు, మే 6, ప్రభాతవార్త**




సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో భాగంగా పోలింగ్ విదులకు హాజరయ్యే ఉద్యోగులకు సంబంధించి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ రెండో రోజు కొనసాగింది. గూడూరులోని జడ్పి బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్‌లో 2101 మంది ఉద్యోగులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. అక్కడ ఎలాంటి ప్రచారాలు జరగకుండా ఉండేలా పోలీసులు చర్యలు తీసుకున్నారు. ఓటు వేసే ఉద్యోగులు వివరాలు పరిశీలించిన తరువాతే వారిని కేంద్రానికి అనుమతించారు. పోలింగ్ కేంద్రం వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేసారు. 905 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసారు.

## బొజ్జల గోపాలకృష్ణారెడ్డికి ఘన నివాళులు

### -సమాధి వద్ద నివాళులు అర్పించిన కటుంబసభ్యులు

శ్రీకాళహస్తి, మే 6 ప్రభాతవార్త



నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత దివంగత నేత మాజీ మంత్రివర్యులు బొజ్జలగోపాలకృష్ణారెడ్డి వర్ధంతి వేడుకలను పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పట్టణ అధ్యక్షుడు విజయకుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో బొజ్జల చిత్రపటానికి కుమారుడు, ఎంఎల్ఏ అభ్యర్థి బొజ్జలసుధీర్‌రెడ్డి, పార్టీ నేతలు ఆధ్వర్యంలో ఆయనకు ఘననివాళులు అర్పించారు. ముందుగా ఊరందూరు వద్ద ఉన్న గోపాలకృష్ణారెడ్డి సమాధి వద్ద ఆయన సతీమణి బొజ్జలబృందమ్మ, కుమారుడు బొజ్జలసుధీర్‌రెడ్డి, బొజ్జలరిషితారెడ్డి కుటుంబసభ్యులు నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సుధీర్‌రెడ్డితో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోలేక పోయిన వారికి ఫారం-12

### -జిల్లా కలెక్టర్

.తొట్టంబేడు, మే 6 ప్రభాతవార్త



ఎన్నికల విధులు కేటాయించబడి పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోలేకపోయిన వారికి ఫారం 12 అందించి డ్యూటీ ఆర్డర్ మేరకు ఎన్నికల మార్గదర్శకాల మేరకు ఈనెల 7,8 తేదీల్లో ఫెసిలిటేషన్ కేంద్రంలో పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి అనుమతి ఇస్తున్నామని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్‌కుమార్ అన్నారు. ఆయన మాట్లాడుతూ అనివార్య పరిస్థితుల కారణంగా ఎన్నికల విధుల్లో ఉన్న ఓటరు 1 మే 2024లోపు ఫారం 12ను సమర్పించలేకపోయినట్లయితే ఏఆర్వో పరిధిలో సంబంధిత ఉద్యోగి ఓటరుగా నమోదు అయ్యారో ఆర్వోకు ఫారం సమర్పించేందుకు మరియు నియోజకవర్గ పెసిలిటేషన్ కేంద్రంలో తమ ఓటుహక్కును వినియోగించుకునేందుకు అనుమతించాలని పేర్కొన్నారు. ఈనెల 7, 8వ తేదీల్లో ఉదయం 10గం.నుంచి 5గంటల వరకు ఇప్పటికే ఏర్పాటుచేసిన ఫెసిలిటేషన్ కేంద్రాలు పనిచేస్తాయని తెలిపారు. ఉద్యోగులకు మంజూరు చేసిన స్పెషల్ క్యాజువల్ లీవ్‌ను సద్వినియగం చేసుకుంటూ పోస్టల్ బ్యాలెట్ పెసిలిటీ సెంటర్‌లో ఓటుహక్కు అవకాశాన్ని వినియోగించుకోవచ్చన్నారు. భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం నిర్ణీత గడువులోపు ఎన్నికల విధుల్లో ఉన్న అర్హులైన ఓటర్లందరికీ ఓటు హక్కును తప్పకుండా సద్వినియోగం చేసుకునేలా ఆర్వోలు అందరు చర్యలుతీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

## తెదేపా నుంచి వైకాపాలోకి..

శ్రీకాళహస్తి, మే 6 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండలం మర్రిమంద మరియు పాపానాయుడుపేట గ్రామానికి చెందిన 50టిడిపి మైనార్టీకుటుంబాలు మరియు వారి అనుచరులు ఎంఎల్ఏ బియ్యపుమధుసూధనరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీతీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారిలో షబీనా,షాహియా, ముంతాజ్, మోతీ,గుల్షన్, మదర్‌బీ, తదితరులు పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కార్యక్రమంలో ఎంపిటిసి నాగరాజు, సర్పంచ్ సుధీర్, షేక్.మస్తాన్, గౌస్‌భాషా, మోటుపల్లి చంద్రశేఖర్, ఈశ్వర్, జయముని, చెంగల్‌రాజు, జనార్ధన్‌రాజు, మణి, చాన్‌బాషా, లాలు, జయరామయ్య, ఇర్షాద్, అజీమ్‌బాష, రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.

## వాలంటీర్ల రాజీనామాలు

తొట్టంబేడు, మే 6 ప్రభాతవార్త



తొట్టంబేడు మండలంలో వాలంటీర్ల రాజీనామాలు కొనసాగుతున్నాయి. సోమవారం కాసరం గ్రామ సచివాలయంలో పనిచేస్తున్న నలుగురు వాలంటీర్లు రాజీనామాలు చేశారు. జె.చెంచయ్య(క్లస్టర్ 13), యం. మునికుమారి(క్లస్టర్7), వి.కృష్ణవేణి(క్లస్టర్ 1), ఆర్, రాధారాణి(క్లస్టర్ 3), కాగా చియ్యవరం గ్రామ సచివాలయానికి చెందిన పి.పెంచలయ్య(క్లస్టర్ 11), టి.కుమార్ (క్లస్టర్10), బి.మునిరాజ(క్లస్టర్ 09), డి.సుబ్రమణ్యం (05) రాజీనామాలను ఎంపిడిఓ ప్రవీణ్‌ఐజాక్‌కు సమర్పించారు. ఇప్పటి వరకు మండలంలో మొత్తం 63మంది వాలంటీర్లురాజీనామాలను సమర్పించినట్లు ఎంపిడిఓ తెలిపారు.

## టిడిపి నుంచి వైసిపిలోకి వలసల జోరు

ఏర్పేడు, మే 6, ప్రభాతవార్త;



ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది టిడిపి నుంచి వైసిపిలోకి వలసల జోరు పెరిగింది. సోమవారం మండలంలోని పాపానాయుడుపేట, మర్రిమంద గ్రామాలకు చెందిన 50 ముస్లిం కుటుంబాల వారు. వారి అనుచర గణం వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. బియ్యపు మధుసూదన్‌రెడ్డి వారిని పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో నాగరాజు,ఎస్‌కె మస్తాన్, డిజె సుధీర్, గౌస్ భాషా, మోటుపల్లి చంద్రశేఖర్, ఈశ్వర్, జయముని, చెంగల్ రాజు, జనార్ధన్‌రాజు, మణి, చాన్ భాషా, లాలు, జయరామయ్య, ఇర్షాద్, అజీమ్ భాష, షేక్ రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.

## రేపటి చైతన్యవంతమైన ప్రపంచానికి యువతను సన్నద్ధం చేద్దాం

ఏర్పేడు, మే 6 ప్రభాతవార్త;



రేపటి చైతన్యవంతమైన ప్రపంచానికి అవసరమైన సామర్థ్యాలతో యువతను సన్నదం చేద్దామని ఐఐటి డైరెక్టర్ ప్రొ, కెఎన్ సత్యనారాయణ పేర్కొన్నారు. సోమవారం ఐఐటిలో రెండు రోజులుగా నిర్వహించిన ఈకార్యక్రమంలో ఉన్నత విద్యా విషయాలతో పాఠశాల విద్యను సమన్వయం చేసేఒక మైలురాయి ప్రయత్నంలో సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ ఐఐటి తిరుపతి సహకారంతో యాభై మందికి పైగా మేథో ఒడిస్సీగా పని చేసిన రెండు రోజుల కార్యక్రమాన్ని నిర్వహించింది. భారతదేశంలోని వివిధ ప్రాంతాల నుండి పాఠశాలల ప్రధానోపాధ్యాయులు. కాన్‌క్లేవ్‌కు ఐఐటి డైరెక్టర్ కెఎన్ సత్యనారాయణ స్కాలస్టిక్ ఫ్రేమ్‌వర్క్‌లో అకడమిక్ లీడర్‌షిప్ యొక్క కీలక పాత్రను విశదీకరించారు. డాక్టర్ వనీత్ కశ్యప్ ఇదే అంశంపై జ్ఞానాన్ని అందించారు. రేపటి నాయకులను తీర్చి దిద్దడంలో విద్యావేత్తల ఆవశ్యకతను వివరించారు. ఎజెండా భౌతిక శాస్త్ర భోధనా శాస్త్రాన్ని పెంపొందించే లక్ష్యంతో కూడిన ఉపన్యాసాన్ని కలిగి ఉంది. తద్వారా విద్యా బురుజులలో సైన్స్ భోధన యొక్క క్యాలిబర్‌ను పెంపొందించే జాతీయ మిషన్‌తో జతకట్టిన యం ఆర్ ద్వారా నడిపించబడిన ఒక ఆకర్షణీయమైన సంభాషణ సిబియస్ఈ యొక్క రాజీవ్ పాండే దూర దృష్టితో కూడిన విద్యా వ్యూహాల మార్పిడి కోసం ఒక సహకార వేదికను అందించారు. పరివర్తనాత్మక జాతీయ విద్యా విధానం 2020 ద్వారా వివరించబడినట్లుగా కొత్త దశ నుండి నైపుణ్యం ఆధారిత విద్యను పెంపొందించడంలో సిబియస్ఈ యొక్క నిబద్దతకు ఈ చొరవ నిదర్శనంగా నిలుస్తోంది. ఇది సెకండరీ పాఠశాల విద్య మరియు తృతీయ విద్యావిదానం మధ్య అగాధం ఏర్పడి భరోసా కల్పించే భవిష్యత్ దిశగా సాగుతుందన్నారు. ఈకార్యక్రమంలో పలువురు ప్రధానోపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గుత్తా మునిరత్నం నాయుడు సేవలు మరువలేనివి

ఏర్పేడు, మే6, ప్రభాతవార్త;



రాస్ వ్యవస్థాపకులు కార్యదర్శి పద్మశ్రీ డాక్టర్ గుత్తా మునిరత్నం నాయుడు సేవలు మరువలేనివని పాపానాయుడుపేట సర్పంచి శ్రీమతి లలిత కరుణాకరన్ అన్నారు. మండలంలోని పాపానాయుడుపేట గ్రామంలో నెలకొల్పిన రాస్ సేవా నిలయంలో సోమవారం ఆయన తృతీయతతత వర్ధంతి సందర్భంగా నవజీవన్ కంటి చారిటబుల్ సహకారంతో ఉచిత కంటి వైద్య శిభిరాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా రాస్ జన శిక్షణా సంస్థాన్ కేంద్ర ప్రభుత్వ శిక్షణ నైపుణ్య అభివృద్ధి సంస్థ ద్వారా 60మంది మహిళలకు కుట్టుమిషన్లపై శిక్షణ పూర్తి చేసిన లబ్దీదారులకు శిక్షణ దృవీకరణ పత్రాలను అతిథుల చేతుల మీదుగా అందించారు. ఉచిత కంటి పరీక్షల్లో 160 మంది పరీక్షలు చేయించుకోగా, అందులో 31మంది శస్త్ర చికిత్సలకు ఎంపిక చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో పొదుపు సంఘాల సభ్యులు, రాస్ ప్రాజెక్టు అధికారి బాలాజీరెడ్డి, ఫీల్డ్ అధికారి ఓటి వెంకట్ కుమార్, ఎం మునీంద్ర, రాస్ సిబ్బంది. డ్రగ్ అడిషన్ సిబ్బంది. నవజీవన్ కంటి ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తృటిలో తప్పిన ప్రమాదం

### - మరమ్మతు చర్యలు చేపట్టిన ట్రాన్స్‌కో ఏఈ

విజయపురం, మే 6 ప్రభాతవార్త:



మండలంలోని జంబాడ-పాతార్కాడు మార్గ మధ్యమంలో ఆలయంలో వద్ద సోమవారం విద్యుత్ స్తంభం నేలకొరిగి విద్యుత్ లైన్లు మండుకున్నాయి. చిన్న జంబాడ వద్ద ఉన్న కోరా ప్యాక్ ఫ్యాక్టరీకి సంబంధించిన లారీ విద్యుత్‌లైన్‌కు తగలడంతో విద్యుత్ స్తంభం నేలకొరిగి లైన్లు కలసిపోవడంతో ప్రమాదం సంభవించింది. ప్రమాదం గుర్తించిన గ్రామస్థులు ట్రాన్స్‌కో ఏఈ చంద్రబాబుకు సమాచారం అందించి విద్యుత్ నిలుపుదల చేయడంతో ప్రమాదం దృటిలో తప్పింది. అనంతరం మరమ్మతు చర్యలు నిర్వహించారు.

## గాండ్ల సంఘం నేతల ఆత్మీయ సమావేశం

విజయపురం, మే 6 ప్రభాతవార్త:



మండలంలోని గొల్లకండ్రిగ గాండ్ల సంఘం నేత శరవణ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా భానుప్రకాష్ మాట్లాడుతూ వైసీపీ అధికారంలో వచ్చి రాష్ట్రంలో ప్రశాంతత కొరవడిందని, దౌర్జన్యం దోపిడీ పెరిగిందని ఆరోపించారు. గాండ్ల సంఘం సభ్యులు అందరూ టీడీపీ వెంటే ఉంటామన్నారు. అనంతరం పన్నూరు బీసీ కాలనీలో 20 మంది భాను సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంట్ కార్య నిర్వాహక కార్యదర్శి బాలసుబ్రహ్మణ్యంరాజు, మండల టీడీపీ అధ్యక్షుడు రమేష్‌రాజు, తెలుగు మహిళా అధ్యక్షురాలు గుణభూషణమ్మ, నాయకులు రామచంద్రారెడ్డి, శివలింగం, రఘునాథరెడ్డి, బెంజిమన్, ముకుందరెడ్డి, బాబు, గోవర్ధన్, రవిచంద్రారెడ్డి, సుధాకర్, మునిభాస్కర్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజన్‌లకు ప్రశాంతంగా పోలింగ్

విజయపురం, మే 6 ప్రభాతవార్త:



మండలంలో సోమవారం సీనియర్ సిటిజన్‌లకు పోలింగ్ ప్రశాంతంగా జరిగిందని తహసీల్దార్ మల్లికార్జున్‌రావు తెలిపారు. మండలంలో 80 సంవత్సరాలకు పైబడిన సీనియర్ సిటిజన్లు మొత్తం 8 మంది దరఖాస్తు చేసుకున్నారని, వారికి ఎలాంటి అవాంతరం లేకుండా బ్యాలెట్ పేపర్ ద్వారా ఓటు హక్కు కల్పించామన్నారు. కార్యక్రమంలో ఎన్నికల అధికారులు ఆంజనేయులు, ప్రశాంత్, పోలింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## హోమ్ ఓటింగ్ వినియోగించుకున్న 80 మంది ఓటర్లు

నగరి, మే 6 ప్రభాతవార్త:



నియోజకవర్గంలో 80 మంది ఓటర్లు సోమవారం హోం ఓటింగ్ సదుపాయాన్ని వినియోగించుకుని ఓటు వేశారు. 2024 సాధారణ ఎన్నికల్లో భాగంగా రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా మొట్ట మొదటి సారిగా హోం ఓటింగ్‌ను ప్రవేశ పెట్టారు. 85 సంవత్సరాలకు పైబడిన వయో వృద్ధులు, 40 శాతం కన్నా ఎక్కువ వికలత్వం ఉన్న వారికి ఇంటి వద్దే ఓటు వేసుకునే సదుపాయం కల్పించారు. 170 నగరి అసెంబ్లీ నియోజకవర్గంలో వడమాలపేటలో 10 మంది, పుత్తూరు మండలంలో 7, విజయపురం మండలంలో 8, పుత్తూరు మున్సిపాలిటీలో 20, నగరి రూరల్ 9, నగరి మున్సిపాలిటీలో 27 మంది అంటూ నియోజకవర్గంలో వయో వృద్ధులు 48 మంది, వికలాంగులు 45 మంది హోం ఓటింగ్ పద్ధతికి దరఖాస్తు చేసుకున్నారు. సోమవారం 7 పోలింగ్ బృందాల ద్వారా ఎన్నికల అధికారి కె.వెంకటరెడ్డి హోం ఓటింగ్‌ను పూర్తి చేశారు. 93 మందికి గాను 80 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మిగిలిన వారు మంగళవారం వినియోగించుకోవాలని ఎన్నికల అధికారి తెలిపారు.

## నీటి ట్యాంకర్‌ను ద్విచక్రవాహనం ఢీకొని యువకుడు మృతి

రేణిగుంట, మే 6 ప్రభాతవార్త:

రేణిగుంట పాత చెక్‌పోస్టు సమీపంలో సోమవారం ట్రాక్టర్‌కు తగిలించి ఉన్న నీటి ట్యాంకర్‌ని ద్విచక్రవాహనం వెనుక వైపు నుంచి ఢీకొనడంతో వేణుగోపాలపురం చెందిన రాఘవేంద్ర(మణి 30) మృతి చెందాడు. రేణిగుంట పోలీసులు సంఘటనా స్థలం చేరుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## సామాజిక పాలన సిఎం జగన్‌ది

### గత పదేళ్లుగా మతత్వం చిచ్చుతో బీజేపి కుట్ర
### బ్యాక్ వర్డ్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు జస్టిస్ ఈశ్వరయ్య పిలుపు

తిరుపతి హెల్త్, మే 6, ప్రభాతవార్త



సామాజిక న్యాయ పాలనలో అణగారిన బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతే లక్ష్యంగా దేశంలో సంక్షేమ పాలన అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని ఆల్ ఇండియా బ్యాక్ వర్డ్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు జస్టిస్ ఈశ్వరయ్య స్పష్టం చేసారు. సోమవారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ప్రస్తుతం రాష్ట్ర ఎన్నికల నేపథ్యంలో పోటీ రాజకీయ పార్టీల వ్యవహార తీరుపై మాట్లాడుతూ వెనుకబడిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల సంక్షేమం కోసం, సామాజిక న్యాయం, రాజ్యాంగ హక్కుల కోసం ఫెడరేషన్ ద్వారా నిరంతరం తాను పోరాడుతున్నానన్నారు. రాజ్యాంగ హక్కులు సాధనతో సామాజిక న్యాయం దశగా పాలన సాగినప్పుడే బడుగు బలహీనవర్గాల బతుకులకు భరోసా ఉంటుందన్నారు. ప్రస్తుతం ఎన్నికల వేళ సామాజిక న్యాయం గురించి, సామాజిక స్పృహ తీసుకువచ్చి బడుగు, బలహీనవర్గాల్లో రాజకీయ చైతన్యం తీసుకొచ్చేందుకు రాష్ట్ర వ్యాప్తంగా బాధ్యతతో పర్యటన సాగిస్తున్నామన్నారు. సామాజిక న్యాయం చేసే ప్రభుత్వానికి అండగా నిలిచి మరింత అభివృద్ధి పథంలో పయనించాలని కోరారు. ఈ సమావేశంలో ఎస్సి, ఎస్టీ, బీసీ మైనారిటీ అధ్యయన కమిటీ జాతీయ మాజీ చైర్మన్ కృష్ణయ్య, సీనియర్ న్యాయవాది వందాడి వెంకటేశ్వర్లు, రాయచోటి మార్కెటింగ్ కమిటీ చైర్మన్ శశిరేఖ, రాష్ట్ర హ్యూమెన్ రైట్స్ అధ్యక్షుడు లవ్లీ వెంకటేష్, బీసీ నాయకులు బుసగాని లక్ష్మయ్య, నాగరాజు, సదాశివ, వెంకటేష్ యాదవ్, న్యాయవాది మాసమయ్య పాల్గొన్నారు.

## గంగాధర్‌కు డాక్టరేట్ ప్రదానం

తిరుపతి క్రీడ, మే 6, ప్రభాతవార్త



ప్రతిభకు, జ్ఞానానికి అంగవైకల్యంతో సంబంధం లేదని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ ఆర్కియాలజీ శాఖలో పరిశోధన చేసిన శ్రీ పాద గంగాధర్ మరోసారి నిరూపించారు. అంధుడు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల చరిత్ర అధ్యాపకుడైన ఆయన హిస్టారికల్ స్టడీ ఆఫ్ గద్వాల్ సంస్థానం అనే అంశం పై మంచి పరిశోధన చేసి పిహెచ్‌డి డిగ్రీ పొందినట్లు ఎస్వీయూ పరీక్షల నియంత్రణాధికారి దామ్లా నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. వీరు హిస్టరీ, ఆర్కియాలజీ శాఖాధిపతిగా ఉన్న ఆచార్య భాస్కర్ రెడ్డి పర్యవేక్షణలో పరిశోధన పూర్తి చేశారు.

## కార్మికులు కర్షకులకు అండగా ఉండేది వైకాపానే!

### ఆత్మీయ సమావేశాల్లో ఎంఎల్ఏ

శ్రీకాళహస్తి,మే 6 ప్రభాతవార్త



కార్మికులు కర్షకులు,ఆటో కార్మీకులకు అండగా ఉంటూ వారిని కంటికి రెప్పలా కాపాడుతున్నది వైకాపా అని కార్మికుల పక్షపాతి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అన్నారు. సోమవారంకైకాల వారి సత్రంలో రజక సంఘ సామావేశాలు పాకాల రమేష్ సారధ్యంలో నిర్వహించగా శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు శ్రీనివాసులు సారథ్యం వహించారు. అలాగే మహేష్ కళ్యాణ్ సదన్‌లో ఆటో కార్మికుల యూనియన్ ఆత్మీయ సమావేశం అమాన్ సారధ్యంలో ఏర్పాటు చేసారు.ఈ సమావేశాల్లో కార్మికులకు శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి వరాల జల్లు కురిపించారు.ఈ కార్యక్రమాల్లో రజక కులవృత్తుల సమాఖ్య వ్యవస్థాపకులు ఆవరంబేటి జయశ్యామ్,జిల్లా,స్థానిక నాయకులు హాజరయ్యారు.ఆటో కార్మికుల యూనియన్ సమావేశంలో పగడాల రాజు, పఠాన్ ఫరీద్‌ఖాన్ ఆటో హమీద్, యూనియన్ అధ్యక్షుడు సురేష్, ఉస్మాన్‌బాషా, జులేషా, నారాయణ, అరుణ్‌కుమార్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

## నేటి నుంచి గ్రామాల్లో ప్రారంభంకానున్న గంగజాతర వేడుకలు

నారాయణవనం, మే 6 ప్రభాతవార్త :



మండలంలోని భీమునిచెరువు, కశింమిట్ట, వెత్తలతడుకు, జిఎన్.కండ్రిగ, నాగిలేరు, తిరువట్యం గ్రామాల్లో మంగళవారం నుంచి గంగజాతర వేడుకలు ఘనంగా ప్రారంభంకానుంది. ఈ సందర్భంగా గంగమ్మ అమ్మవారి ఆలయాలను సర్వంగా సుందరంగా ముస్తాబు చేస్తున్నారు. గంగమ్మ ఆలయాల ఎదుట చలువపందేళ్లు, విద్యుత్‌ధీపాలంకరణ, తోరణాలు, పచ్చనివేపాకు తోరణాలను కడుతున్నారు. ఉత్సవాల్లో భాగంగా మంగళవారం మొదటిరోజు రాత్రి అమ్మవారిని ట్రాక్టర్‌పై ఊరేగించడం, రెండవరోజు రాత్రి అమ్మవారి నిజమజ్జనం, పాటకచ్చేరి, మూడవరోజు భక్తులు ముళ్లుగుచ్చుట, వివిధరకాల సాంస్కృతిక కార్యక్రమాలతో ఉత్సవాలు ముగియనుంది.

## ఘనంగా సాగుతున్న భాష్యకారుల ఉత్సవాలు

నారాయణవనం, మే 6 ప్రభాతవార్త :



నారాయణవనంలోని కల్యాణవేంకటేశ్వరుని ఆలయంలో వెలసిన భాష్యకారుల ఉత్సవాలు గత నాలుగు రోజులుగా ఘనంగా సాగుతున్నది. ఉదయం అమ్మవారిని,స్వామివారిని సుప్రభాత సేవలతో మేల్కొలిపి, శుద్ధి, పుణ్యవచనం, గంట, అర్చన, బలి, తోమాలసేవ, నిత్యకైంకర్య పూజ కార్యక్రమాల అనంతరం పాలు, పెరుగు, నెయ్యి వంటి సుగంధద్రవ్యాలతో అభిషేకించారు. అనంతరం స్వామి, అమ్మవారిని వివిధ రకాల పుష్పాలతో సుమనోహరంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. సాయంత్రం తిరుచ్చివాహనంపై అదిరోహించి ఊరేగించారు. మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ స్వామి వారు ఊరేగారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని టెంకాయ హారతులు, నైవేద్యం సమర్పించుకున్నారు.

## రెడ్డివారి చెంగారెడ్డి అన్న కుమారుడు రాజవేల్‌రెడ్డి వైసీపీలో చేరిక

నగరి, మే 6 ప్రభాతవార్త:



నిండ్ర మండలం కొప్పేడు గ్రామానికి చెందిన మాజీ మంత్రి రెడ్డివారి చెంగారెడ్డి అన్న కుమారులు రెడ్డివారి రాజవేల్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ నుంచి వైసీపీలో మంత్రి రోజా సమక్షంలో సోమవారం చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా పద్మశ్రీ మునిరత్నం వర్ధంతి వేడుకలు

రేణిగుంట, మే 6 ప్రభాతవార్త:



రాస్ స్వచ్చంద సేవా సంస్థ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి, అధ్యక్షులు దివంగత పద్మశ్రీ గుత్తా మునిరత్నం వర్ధంతి వేడుకలు రేణిగుంట మండలం చైతన్యపురం రాస్ విజ్ఞానకేంద్రంలో సోమవారం ఘనంగా జరిగాయి. ముందుగా గుత్తా మునిరత్నం చిత్రపటానికి రాస్ కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త, హెడ్ శ్రీనివాసులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో కేవీకే హెడ్ డా. ఎస్.శ్రీనివాసులు, కేవీకే కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్తలు, రాస్ కేవీకే వ్యవసాయ పాలిటెక్నిక్ విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

## టీడీపీలో చేరిన మామండూరు సర్పంచ్

రేణిగుంట, మే 6 ప్రభాతవార్త:



రేణిగుంట మండలం మామండూరు పంచాయతీ వైసీపీ సర్పంచ్ చిత్తూరు జయమ్మ ఆమె కుమారుడు వైసీపీ కీలక నేత విశ్వనాథ్ యాదవ్, ఉప సర్పంచ్ మురుగయ్య, వార్డు మెంబర్లు జిలేఖ, అఫ్రోజ్, కాంచన, సుశీలతో పాటు సుమారు 20 మంది వైసీపీ నుంచి శ్రీకాళహస్తి టీడీపీ ఉమ్మడి అభ్యర్థి సుధీర్‌రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. వీరితో పాటు ఖాదర్ బాషా, మోదీన్, భాస్కరయ్య, మురళి, బత్తయ్య, జయచంద్ర, చాన్ బాషా, సుబ్రహ్మణ్యం, గంగాధరం, కదుపోటయ్య, దేవేంద్ర, చంటయ్య, ఫయాజ్, సుబ్బయ్య, అల్లిబాషా, దనా, వినయ్, వెంకటేష్, చిరంజీవి, కదుపోటయ్య టీడీపీలో చేరారు. వీరిని బొజ్జల సుధీర్‌రెడ్డి టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో తిరుపతి జిల్లా పార్లమెంట్ నాయకులు చెర్లోపల్లి సుబ్రహ్మణ్యంరెడ్డి, రేణిగుంట మండల టీడీపీ అధ్యక్షుడు ముని చంద్రారెడ్డి, మామండూరు హనీఫ్, కుమారస్వామి, సుబ్బరాయాచారి తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా రేణిగుంట మండలంలోని వివిధ పంచాయతీల నుంచి సుమారు 200 మంది టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు.

## శ్రీకావమ్మ వారికి పులివర్తి నాని సారె

చంద్రగిరి, మే 6 ప్రభాతవార్త:



స్థానిక పాతపేటలోని శ్రీకావమ్మ అమ్మవారికి ఆదివారం రాత్రి టిడిపి ఎంఎల్ఏ అభ్యర్థి పులివర్తి నాని సారెను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. కావమ్మ వారి తిరునాళ్ళు వైభవంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఆలయానికి చేరుకున్న ఆయనకు సాదర స్వాగతం పలికి సారెను స్వీకరించారు, అమ్మవారి దర్శన ఏర్పాట్లు గావించి, ప్రత్యేక పూజల నిర్వహించి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఏ.వి.రమణమూర్తి, ముడిపల్లి సురేష్ రెడ్డి, మొక్కల చంద్రశేఖర్ రెడ్డి, ఉస్మాన్, ప్రవీణ్, మండలం లోకేష్ రాయల్, తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే ఆదివారం వారపు సంత రద్దు

### ఎన్నికల వేళ 144 సెక్షన్ అమలు

చంద్రగిరి, మే 6 ప్రభాతవార్త:

వచ్చే ఆదివారం మే 12న వారపు సంతను రద్దు చేసినట్లు పంచాయతీ సర్పంచ్ ముద్దికుప్పం రూపరామమూర్తి, ఈఓ మహేశ్వరయ్య సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. మే 13 సోమవారం రోజున ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల పోలింగ్ కారణంగా చంద్రగిరి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో, శ్రీపద్మావతీ జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేసినందున ఈ ప్రాంతంలో 144 సెక్షన్ అమలు చేయబడుతుందన్నారు. పోలింగ్ కేంద్రాలకు సమీపంలో ఎటువంటి వ్యాపారాలను ప్రారంభించకూడదనే నిబంధనలను అనుసరించి వారపు సంతను రద్దు చేసినట్లు పేర్కొన్నారు.

## బాబు యాదవ్ తన అనుచరులతో టిడిపిలో చేరిక

రామచంద్రాపురం, మే 6 ప్రభాతవార్త:



వైసిపి రామచంద్రాపురం డివిజినల్ అధ్యక్షుడు పాలపర్తి బాబు యాదవ్ సోమవారం 100 మంది అనుచరులతో కలసి టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. అదేవిధంగా కమ్మకండ్రిక వైసిపి సర్పంచ్ కాకర్ల కావ్య, ఉప సర్పంచ్ కాకర్ల వేణుగోపాల్ నాయుడు, కాకర్ల లంబోధర నాయుడు టిడిపిలో చేరారు. వీరిని పులివర్తి నాని, ప్రముఖ పారిశ్రామికవేత్త డాలర్స్ దివాకర్ రెడ్డి సాదరంగా ఆహ్వానించి పార్టీకండువాలను అలకరించారు. పివి పురం పంచాయతీకి చెందిన రామదాసు రెడ్డి, అశోక్ రెడ్డి, రమేష్ రెడ్డి, రఘునాథ రెడ్డి, మరో 50 మంది టిడిలో చేరారు. వీరికి పార్టీ కండువాలు కప్పి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు తిరుమల రెడ్డి, సీనియర్ నాయకులు చినబాబు, జనార్ధన్ చౌదరి, విజయ్‌కుమార్ రాయల్, నరశింహారెడ్డి,రామిరెడ్డి,మధుసూదన్‌రెడ్డి,మునచంద్రనాయుడు,సురేష్‌నాయుడు,పాల్గొన్నారు.

## టీడీపీలో చేరిన వైసీపీ నాయకులు

కేవీబీ పురం, మే 6 ప్రభాతవార్త:

మండలంలోని పెరిందేశం గ్రామంలో ఎమ్మెల్యే ఆదిమూలం ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వైసీపీ పార్టీకి చెందిన రజనికాంత్, సిద్ధూ, మునెయ్య, కె.నాగేష్, సుబ్రహ్మణ్యం టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. కార్యక్రమంలో మణికంఠ, వెంకటరావు, వెంకటయ్య, మురుగేష్, మురగయ్య, చంద్రయ్య, గోపి, బొబ్బిలి, నాధముని, లక్ష్మయ్య, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకుంటున్న ఉద్యోగులు - జిల్లా ఎన్నికల అధికారి

సత్యవేడు, మే 6 ప్రభాతవార్త: సత్యవేడు ఎంపీడీవో కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో పార్లమెంట్ ఈవీఎం కమిషనింగ్‌ను కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్‌కుమార్ పరిశీలించారు. ఎన్నికల విధుల్లో ఉండిపోస్టల్ బ్యాలెట్ వినియోగం కొరకు ఎన్నికల విధులు కేటాయించబడిన ఉద్యోగులు, అత్యవసర సేవల వారు నేడు రెండో రోజు రిటర్నింగ్ అధికారి పరిధిలోని సత్యవేడు ఎంపీడీవో కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్లలో ప్రశాంతంగా తమపోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకుంటున్నారని, ఫెసిలిటేషన "సెంటర్‌లో అన్ని రకాల వసతులు ఏర్పాటు చేశామని, అలాగే ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో పార్లమెంట్ ఈవీఎం కమిషినింగ్ ఉదయం నుంచి ప్రారంభ మైందని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి పేర్కొన్నారు. సోమవారం ఉదయం 169 సత్యవేడు(ఎస్‌సీ) అసెంబ్లీ నియోజకవర్గంలో పోస్టల్ బ్యాలెట్ వినియోగం కొరకు సత్యవేడు ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోస్టల్ ఓటింగ్ సెంటర్, ఫెసిలిటేషన్ సెంటర్‌ను, అక్కడ పోస్టల్ బ్యాలెట్ వినియోగం కొరకు వచ్చే వారికి ఏర్పాటుచేసిన వసతులను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో 23 తిరుపతి పార్లమెంట్‌కు సంబంధించిన ఈవీఎం కమిషనింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోస్టల్ బ్యాలెట్ వినియోగం కొరకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు అప్రమత్తంగా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని రిటర్నింగ్ అధికారి 169 సత్యవేడు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారికి సూచించారు. రిటర్నింగ్ అధికారి కలెక్టర్‌కు వివరిస్తూ తాగునీరు, చైర్స్, షేడ్, హెల్ప్ డెస్క్, ఏర్పాటు కనీస సదుపాయాలు కల్పించడం జరిగిందని, తగినంత బందోబస్తు ఏర్పాటు ఉందని తెలిపారు. అలాగే పార్లమెంట్ నియోజవర్గ ఈవీఎంల కమిషనింగ్ ఉదయం నుంచి రాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థుల సమక్షంలో ప్రారంభమైందని 36 సెక్టార్లుగా 36 టేబుల్‌లతో 10 రౌండ్లలో జరిగేలా ఏర్పాటుతో 3 బెల్ ఇంజనీర్లు, సుమారు 300 మంది సిబ్బంది ఈ ప్రక్రియలో నిమగ్నమయ్యారని సకాలంలోపూర్తి చేస్తామని వివరించారు. బ్యాలెట్ పేపర్ బ్యాలెట్ యూనిట్‌లో ఫిక్స్‌చేయడం, కమిషనింగ్ ప్రక్రియ ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు కొనసాగుతుందని వివరించారు. కార్యక్రమంలో నియోజకవర్గ తహసీల్దార్ రామాంజనేయులు, అలీఖాన్, ఎంపీడీవో, సర్వే, స్ట్రాంగ్ రూం సిబ్బంది, ఎన్నికల సెక్షన్ సిబ్బంది లు పేర్కొన్నారు.



సత్యవేడు ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోస్టల్ ఓటింగ్ సెంటర్లను పరిశీలిస్తున్న ఎన్నికల అధికారి

## బాబు పాలనలో బీసీలకు మొండి చెయ్యి

**రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య**



మేనిఫెస్టో రిలీజ్ చేస్తున్న రాజ్యసభ సభ్యుల కృష్ణయ్య, మస్తాన్ రావు, రామ్ కుమార్ రెడ్డి

వెంకటగిరి టౌన్, మే 6 ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ బీసీలను ఉపయోగించుకొని వదిలేస్తుందని రాజ్యసభ సభ్యులు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య తెలిపారు. వెంకటగిరిలోని నేదురుమల్లి భవనంలో జరిగిన బీసీ సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. చంద్రబాబు నాయుడు సిఎంగా ఉండగా బీసీలకు ఎలాంటి మేలు చేయలేదని విమర్శించారు. బీసీల పిల్లలు బాగా చదువుకోవాలని సిఎం జగన్మోహన్ రెడ్డి అమ్మఒడి విద్యార్థి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. బీసీ కులస్తుడైన తనకు రాజ్యసభ సభ్యునిగా సిఎం జగన్మోహన్ రెడ్డి చేశారని తెలిపారు. రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు మాట్లాడుతూ తాను 32 సంవత్సరాలు పాటు తెలుగుదేశం పార్టీలో ఉన్నానని ఎలాంటి మేలు జరగలేదన్నారు. సిఎం జగన్మోహన్ రెడ్డి తనను రాజ్యసభ సభ్యునిగా చేశారని తెలిపారు. బీసీలకు వైసిపి ప్రభుత్వం అనే మేలు జరుగుతుందని చెప్పారు. ఎమ్మెల్సీ పోతుల సునీత మాట్లాడుతూ బీసీలు అంటేనే తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు చిన్నచూపు చూస్తారని తెలిపారు. వైసిపి అభ్యర్థి రాంకుమార్ రెడ్డి మాట్లాడుతూ బీసీలకు పెద్దపీట వేసింది సిఎం జగన్మోహన్ రెడ్డి అని తెలిపారు. మాజీ సిఎం చంద్రబాబు నాయుడు ఎన్నికలు ముందు ఇచ్చిన ఒక హామీని కూడా నెరవేర్చలేదన్నారు. తిరుపతి పార్లమెంటు వైసిపి అభ్యర్థి గురుమూర్తి మాట్లాడుతూ సిఎం జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోనే రాష్ట్రం అభివృద్ధి చెందిందన్నారు. నా ఎస్సీ నా బీసీ నా మైనారిటీ అనే హక్కు ఒక జగన్మోహన్ రెడ్డికే ఉందన్నారు. నియోజకవర్గంలో చేపట్టే అభివృద్ధి పనులు మేనిఫెస్టోను రాజ్యసభ సభ్యులు రామ్ కుమార్ రెడ్డితో కలిసి ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ దొంతు శారద, చైర్ పర్సన్ నక్క భానుప్రియ, నియోజకవర్గం పరిశీలకులు ధనంజయ రెడ్డి, నాయకులు దొంతు బాలకృష్ణ, కౌన్సిలర్లు జానకీరామయ్య, సుబ్బారావు, పూజారి లక్ష్మీ, గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గోతులు తవ్వారు, పూడ్చడం మరిచారు

**కేవీబీ పురంలో ఫైబర్ నెట్ నిర్వాకం**
**మూగజీవాల ప్రాణాలతో చెలగాటమాడుతున్న వైనం**



గుంతలో పడిపోయిన ఆవుని తాడుతో లాగుతున్న స్థానికులు

కేవీబీ పురం, మే 6 ప్రభాతవార్త: కేవీబీ పురం మండలం కొత్తూరు గ్రామంలో ఫైబర్ నెట్ నిర్వాకుల నిలువెత్తు నిర్లక్ష్యం మూగజీవాలు పాలిట యమపాశంగా మారింది. నాలుగు నెలల క్రితం కేబుల్ మరమ్మతులు కోసం ఫైబర్ నెట్ నిర్వాహకులు భారీ లోతు కలిగిన గుంటలను రోడ్డు పక్కన తవ్వి మరమ్మతులు చేశారు. కానీ వాటిని పూర్చడం మరచిపోయారు. దీంతో అటుగా మేత కోసం వెళుతున్న మూగ జీవాలు తరచూ పడిపోతూ కొన్ని ప్రాణాలు వదులుతున్నాయి. ఈ విషయమై పలు సార్లు ఫైబర్ నెట్ నిర్వాహకులకు తెలియజేసిన వాళ్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని రైతులు వాపోతున్నారు. నాలుగు నెలల కాలంలో పదుల సంఖ్యలో పశువులు ఈ గోతుల్లో పడిపోతున్నట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాజాగా కొత్తూరు గ్రామానికి చెందిన ఓబుల్‌రెడ్డి రైతు సంబంధించిన జెర్సీ ఆవు గుంటలో పడిపోవడంతో గమనించిన స్థానికులు తాడు సహాయంతో వెలికి తీశారు. పాడి పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్న రైతులకు గుంటలు మృత్యుకుహారాలుగా మారిపోయాయి. దీనిపై ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గుంటలను పూడ్చి వేయాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ కాదు...
## ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ : గాలి భానుప్రకాశ

పుత్తూరు, మే 6 ప్రభాతవార్త : దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ అమల్లోకి తీసుకొచ్చారని అయితే అది ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ అని టిడిపి నగరి ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భానుప్రకాశ్ ఆరోపించారు. పుత్తూరు ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ల్యాండ్ టైట్లింగ్ చట్టం గతేడాది అక్టోబరు 31వ తేదీ నుంచి అమల్లోకి వచ్చేలా వైసిపి ప్రభుత్వం జిఒ నెంబరు 512 విడుదల చేసిందని తెలిపారు. ఆ మేరకు దీనికి ఛైర్మన్, కమిషనర్, సభ్యులను నియమిస్తూ ఎపి ల్యాండ్ అథారిటీని ఏర్పాటు చేసిందన్నారు. గతంలో భూవివాదాలకు సంబంధించిన కేసులు సివిల్ కోర్టులలో నడిచేవని, కోర్టులకు వుండే అధికారాన్ని ఈ కొత్త చట్టంతో రెవెన్యూ శాఖాధికారులకు కట్టబెట్టారని తెలిపారు. ఈ చట్టంలోని సెక్షన్ 5 ద్వారా లభించిన వెసులుబాటుతో జగన్ తన మనుషులను టైటిల్ రిజిస్ట్రేషన్ అధికారులుగా నియమించుకుని ల్యాండ్ టైటిల్ రిజిస్టర్‌లో అసలు యజమానుల పేర్లకు బదులు వైకాపా నాయకుల పేర్లు రాసేసుకుని భూకబ్జాలకు పాల్పడతారని ఆందోళన వ్యక్తం చేశారు. అ ఇంత ప్రమాదకరమైన చట్టాన్ని తెచ్చిన వైకాపా ప్రభుత్వాన్ని ప్రజలు గద్దె దించాలని విజ్ఞప్తి చేశారు.

## ఎన్నికల విధులు బాధ్యతాయుతంగా నిర్వహించండి

**- జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్**



సూళ్లూరుపేట, మే 6 ప్రభాతవార్త : ఎన్నికల విధులను అధికారులు తమకు కేటాయించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. సోమవారం ఆయన సూళ్లూరు పేటలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ జరుగు తున్న ఫెసిలిటేషన్ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూళ్లూరుపేట ఎస్సీ నియోజకవర్గానికి సంబంధించి ఇవిఎంలో సింబల్ లోడింగ్ ప్రారంభమైందని తెలిపారు. ఈ ప్రక్రియ మంగళవారం నాటికి పూర్తవుతుందని చెప్పారు. అలాగే పోస్టల్ బ్యాలెట్ వినియోగం కోసం వచ్చే వారికి ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించారు. హెల్ప్‌డెస్క్, క్యూలైన్లు, మంచినీటి వసతి, తదితర ఏర్పాట్లపై ఆయన నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఆర్.చంద్రమునికి సూచనలిచ్చారు. రాజకీయ ప్రతినిధుల సమక్షంలో సింబల్ లోడింగ్ కార్యక్రమం జరుపుతున్నామని చెప్పారు. వీడియోగ్రఫి బందోబస్తు నడుమ ఈ ప్రక్రియ చేపడుతున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట డీఎస్పీ శ్రీనివాసరెడ్డి, సూళ్లూరుపేట తహశీల్దార్ గోపాలకృష్ణ, తడ తహసీల్దార్ ఇక్బాల్, మున్సిపల్ కమిషనర్ గంగాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నేటినుంచి కుప్పంలో నారా భువనేశ్వరి పర్యటన

**- 19 గ్రామాల్లో రోడ్‌షోలు..**

**మహిళలతో రచ్చబండ.. జంక్షన్ సమావేశాలు !!**



కుప్పం, మే 6 ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి మంగళ, బుధవారాల్లో కుప్పం నియోజక వర్గంలో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా తొలిరోజు నాలుగు, మరుసటి రోజు 14 గ్రామాల్లో ఆమె రోడ్‌షోలు నిర్వహించడం, మహిళలతో ముఖాముఖి, రచ్చబండ కార్యక్రమాలతో పాటు జంక్షన్ సమావేశాలు నిర్వహించనున్నారు. కుప్పంలో నారా భువనమ్మ పర్యటన వివరాలిలా.. 7వతేది మంగళవారం సాయంత్రం 6.45 గంటలకు శాంతిపురం మండలం అనికెర క్రాస్ చేరుకుంటారు. 7.30గంటలకు సోగడబళ్ల, 8.15 గంటలకు కెనమాకులపల్లి, 9గంటలకు కడపల్లి గ్రామాల్లో పర్యటించి మహిళలతో ముఖాముఖి, రోడ్‌షో నిర్వహిస్తారు. అనంతరం రాత్రి 9.30గంటలకు కుప్పం పిఇఎస్ ఆస్పత్రిలోని అతిథిగృహం చేరుకుంటారు. 8వతేది బుధవారం ఉదయం రామకుప్పం మండలం బందార్లపల్లికి ఉదయం 9గంటలకు చేరుకుంటారు. అక్కడనుంచి పెద్దగెరిగపల్లి, పల్లికుప్పం, పంద్యాలమడుగు, పిఎంకె తాండా, ననియాల, 89 పెద్దూరు, ఆరిమానుపెంటలో పర్యటిస్తారు. భోజన విరామం అనంతరం మధ్యాహ్నం 2గంటలకు వీర్నమల తాండా, బళ్ల, కుర్లపల్లి, గోవిందపల్లి గ్రామాల్లో పర్యటిస్తారు. సాయంత్రం 5గంటలకు కుప్పం మండలం కంగుంది, 6గంటలకు దాసేగానూరు, 7గంటలకు కుప్పం మునిసిపాలిటీ తంబిగానిపల్లి కొటాలులో పర్యటిస్తారు. రాత్రి 8గంటలకు కుప్పం పిఇఎస్ ఆస్పత్రి అతిథిగృహం చేరుకుంటారు.

## ప్రజల జీవితాలతో వైకాపా చెలగాటం

**- ప్రజా శ్రేయస్సు కోసం పాటుపడే చంద్రబాబుకు అవకాశం**
**- చిత్తూరు తెలుగుదేశం ఎంపీ అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాద్‌రావు**



చంద్రగిరి నియోజకవర్గం కొత్త కండ్రిగ గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న తెలుగుదేశం చిత్తూరు ఎంపీ అభ్యర్థి దగ్గుమళ్ల ప్రసాద్‌రావు

రామచంద్రాపురం, మే 6 ప్రభాతవార్త: ప్రజాస్వామ్య విలువలను కాలరాసి ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంను ఇంటికి సాగనంపాలని చిత్తూరు తెలుగుదేశం ఎంపీ అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాద్‌రావు పిలుపునిచ్చారు. చంద్రగిరి నియోజకవర్గం రామచంద్రాపురం మండలం కొత్తకండ్రిగ గ్రామంలో సోమవారం చిత్తూరు తెలుగుదేశం ఎంపీ అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాద్‌రావు, చంద్రగిరి తెలుగుదేశం ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తినానిలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో ఎంపీ అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాద్‌రావు మాట్లాడుతూ ప్రజా శ్రేయస్సు కోసం అహర్నిశలు శ్రమిస్తున్న తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడును సిఎం కుర్చీలో కూర్చొబెట్టడానికి అందరు ఐక్యమత్యంగా కలిసి పనిచేద్దామని పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ ప్రచారంలో పాల్గొనడానికి వచ్చిన ఎంపీ అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాద్‌రావు, ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తినానిలకు తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎంపీ అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాద్‌రావు మాట్లాడుతూ చంద్రబాబునాయుడు సారథ్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి వైపు నడిచిందన్నారు. అలాగే విభజిత ఆంధ్రప్రదేశ్‌ను సైతం తమ పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు ప్రగతి పథం వైపు పరుగులు తీయించారని, అయితే ఆ తరువాత అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌ను అంధకారంలోకి నెట్టివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాలు ప్రజలకు తెలుసునని, ముఖ్యంగా అన్నదాతలు, చేనేతలు, ఎస్సీ, ఎస్టీ, బిసీ, మైనార్టీలు సిఎం వైఎస్ జగన్ నియంతృత్వ పోకడలతో తీవ్రంగా నష్టపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. అన్ని సామాజిక వర్గాలకు సమ న్యాయం చేసే ఎన్‌డిఎ కూటమిని బలపరచాలని ఆయన కోరారు. తెలుగుదేశం విజయం సాధిస్తే ముఖ్యంగా ఎంపీ ప్రజలను భయపెడుతున్న భూ యాజమాన్యపు చట్టం నుండి ఉపశమనం పొందేందుకు వీలవుతుందన్నారు. అలాగే సూపర్ సిక్స్‌లో చెప్పిన పథకాలన్నింటినీ ప్రజలకు చేరువ చేసి ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతుందన్నారు. తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబునాయుడు గురించి చంద్రగిరి నియోజకవర్గ ప్రజలకు బాగా తెలుసునని, ఆయన నాయకత్వంలో పని చేస్తున్న తమను కొత్తకండ్రిగ ప్రజలు ఆశీర్వదించాలని ఆయన కోరారు. చిత్తూరు ఎంపీగా తనను, ఇక్కడి నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న పులివర్తినానిను గెలిపించాలని ఆయన ప్రజలను అర్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి తానికొండ కేశవులు నాయుడు, టిడిపి మండల అధ్యక్షుడు తిరుమల రెడ్డి, బిజెపి చిత్తూరు పార్లమెంటరీ నియోజకవర్గ కార్యదర్శి కాయం హరినాద్ రెడ్డి, టిడిపి నాయకులు చినబాబు, జనార్ధన్ చౌదరి, కోరా హరిప్రసాద్, బాలవీరయ్య నాయుడు, మహేష్ నాయుడు, సురేంద్ర నాయుడు, నరశింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ప్రశాంతంగా హోమ్ ఓటింగ్ ప్రక్రియ

నగరి, మే 6 ప్రభాతవార్త: నగరి అర్బన్ పరిధిలో రామకుప్పం మండలం చెల్లిగానిపల్లిలో వికలాంగులు, వయో వృద్ధులకు, చిత్తూరు అర్బన్ పరిధిలో వయో వృద్ధుల దంపతులు ఇంటి వద్దకు వెళ్లి రెవెన్యూ అధికారులు ఓటు సేకరించారు. జిల్లాలో ఈ నెల 7 తేదీ వరకు ఓటింగ్ ప్రక్రియ జరుగుతుందని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి షన్మోహన్ తెలిపారు. భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు 85 సంవత్సరాలుపైబడిన వృద్ధులకు, వికలాంగులకు ఇంటి వద్దనే ఓటు హక్కు కల్పించే ప్రక్రియ జిల్లాలో సోమవారం సజావుగా సాగింది. జిల్లా వ్యాప్తంగా 566 మంది హోం ఓటింగ్ దరఖాస్తు చేసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు.


**Format C-1**
(for candidate to publish in newspapers, TV)
(for candidate to publish in Newspapers, TV)
Declaration about criminal cases
(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011(Public Interest Foundation &Ors. Vs. Union of India &Anr.)
Name and address of candidate: **M. JAGADEESH,**
Door No. 20-2-523/B, Maruthi Nagar, Korlagunta, Tirupati.
Name of political party: **INDEPENDENT**
(Independent candidates should write **"Independent"** here)
Name of Election: General Elections - 2024 (APLA) - 2024
***Name of Constituency: 167-TIRUPATI**
**I M. JAGADEESH, S/o M GUNA** (name of candidate), a candidate for the above-mentioned election, declare for public information the following details about my criminal antecedents:

**(A) Pending Criminal Case**

| Si No Name of Court | Case No and Dated | Status of cases(s) | Section(s) of Acts concerned and brief Descriptions of offences(S) |
|---|---|---|---|
| 1. CC. No. 1520/2019 on the file of II Additional Judicial Magistrate of I Class, Tirupati | FIR No. 182/2019, East Police Station, Tirupati Dated: 11-04-2019 | Pending Trail | 354b, 323, r/w 34 IPC -Assault or use of Criminal force. |

**B) Details about Cases of Conviction for criminal offences**

| SI.NO | Name of Court & Date(s) of Order(2) | Description of offences (S) & Punishment imposed | Maximum punishment imposed |
|---|---|---|---|
| | Not Applicable | Not Applicable | Not Applicable |

**Sd/- xxxxx**
**M JAGADEESH,**
**167-Tirupati Assembly Constituency**

**Format C-1**
(for candidate to publish in newspapers, TV)
Declaration about criminal cases (As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs Union of India & Anr.)
Name and address of candidate:
**YATHATI RAMESH BABU Son of Y.S.RAJU,** D.No.13-53/1/10, Flat No.G10, Block-A, SVLN Residency-2, Sujatha Nagar, Pendurthi, Visakjapatanam, Andhra Pradesh-530051
Name and address of candidate: **YATHATI RAMESH BABU**
Name of political party: **INDEPENDANT**
(Independent candidates should write **"Independent"** here)
Name of Election
*Name of Constituency: **169 SATYAVEDU (SC) Assembly Constituencies**
I, **YATHATI RAMESH BABU** (name of candidate), a candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents:

**(A) Pending Criminal Case**

| Si No Name of Court | Case No and Dated | Status of cases(s) | Section(s) of Acts concerned and brief Descriptions of offences(S) |
|---|---|---|---|
| 1. The Hon'ble III Additional Sessions Judge at Karimnagar | Case No.& Dated F.I.R. No. 202/2023 of Kalvasrirampur Police, Ramagundam, Telangana | Pending | Under Section 3 (1) ® (s) SC/ST POA Act, under section 290, 323, 506 r/w 34 IPC under section 156 (3) Cr.P.C. |
| 2. The Hon'ble I AdditionalMetropolitan Magistrate cum-Additional Junior Civil Judge at L.B.Nagar | F.I.R. No. 896/2023 of L.B.Nagar Police, Rachakonda, Telangana | Pending | Under Section 406, 420, 506 r/w 34 of |

**B) Details about Cases of Conviction for criminal offences**

| SI.NO | Name of Court & Date(s) of Orders (s) | Description of offences (S) & Punishment imposed | Maximum punishment imposed |
|---|---|---|---|
| | Not Applicable | Not Applicable | Not Applicable |

**YATHATI RAMESH BABU** Son of Y.S.RAJU, D.No.13-53/1/10, Flat No.G10, Block-A, SVLN Residency-2, Sujatha Nagar, Pendurthi, Visakjapatanam, Andhra Pradesh-530051
Sd/- x x x x x
**YATHATI RAMESH BABU**

**Format C-1**
(for candidate to publish in newspapers, TV)
Declaration about criminal cases (As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs Union of India & Anr.)
(for candidate to publish in Newspapers, TV)
Declaration about criminal cases
(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP(Civil) No. 536 of 2011(Public Interest Foundation & Ors.Vs.Union of India& Anr.)
Name and address of candidate: **KAYAM VENKATRATHNAM,**
Door No. 2-127, Thimminaidu Palem, Tirupati
Name of political party: **INDEPENDENT**
(Independent candidates should write "Independent" here)
Name of Election: General Elections - 2024 (APLA) - 2024
*Name of Constituency: 167-TIRUPATI
I **KAYAM VENKATRATHNAM,** S/o KAYAM SUBBAIAH (name of candidate), a candidate for the above-mentioned election, declare for public information the following details about my criminal antecedents:

**(A) Pending Criminal Case**

| Si No Name of Court | Case No and Dated | Status of cases(s) | Section(s) of Acts concerned and brief Descriptions of offences(S) |
|---|---|---|---|
| 1. PRC. No. 39/23 on the file of IV Additional Judicial Magistrate of I Class, Tirupati | FIR No. 218/2018, Alipiri Police Station, Dated: 17-07-2018 | Committal Stage | 307, 323, 506, r/w 34 IPC - Attempt to Murder Causing Hurt and Criminal Intimidation. |
| 2. Not Applicable | FIR No. 199/2021, Gajulamandyam Police Station, Dated: 23-09-2021 | Under Investigation | 420, r/w 34 IPC - Cheating |
| 3. Not Applicable | FIR No. 226/2023, Alipiri Police Station, Dated. 11-06-2023 | Under Investigation | 307, 323, 506, r/w 34 IPC - Attempt to Murder Causing Hurt and Criminal Intimidation. |
| 4. Not Applicable | FIR No. 10/2024, Tiruchanoor Police Station, Dated. 09-01-2024 | Under Investigation | 324, 427, 506 r/w 34 IPC - Grievous hurt, Mischief and Criminal Intimidation |

**B) Details about Cases of Conviction for criminal offences**

| SI.NO | Name of Court & Date(s) of Orders (s) | Description of offences (S) & Punishment imposed | Maximum punishment imposed |
|---|---|---|---|
| | Not Applicable | Not Applicable | Not Applicable |

**KAYAM VENKATRATHNAM,**
**167-Tirupati Assembly Constituency**